# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 30 డిసెంబర్ 2023 16 పేజీలు


## సిడిపబ్ల్యూ స్కీమ్ అగ్నిమాపక కేంద్రాన్ని పునరుద్దరించండి



16లో...

**రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని**
**సిఎం రేవంత్‌రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**సానుకూలంగా స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల నియోజకవర్గంలోని బీర్‌పూర్, రాయికల్ సిపిడబ్ల్యూ స్కీమ్‌లు పునరుద్దరించడంతో పాటు రాయికల్ మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని పునరుద్దరించేందుకు రూ. ఐదు కోట్లు నిధులు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

## ఖరీఫ్ వరి ధాన్యం ఎక్కడ..?

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతులు పండించిన వరిధాన్యం 3 లక్షల 48 వేల 221 మెట్రిక్ టన్నుల ధాన్యం 3 లక్షల 48,221 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకాలకై ధాన్యం కేంద్రాలకు రాకపోవడంతో అధికారులు వేసిన అంచనాలకు తీవ్ర తేడా ఉండడంతో ధాన్యం ఎటు వెళ్లిందని తీవ్ర చర్చ జరుగుతుంది.



- 3.50 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు
- 6.50 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి
- జిల్లాలో 417 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- ఇప్పటికీ కొనుగోలు చేసిన ధాన్యం 3,00,303 మెట్రిక్ టన్నులు
- 1,476 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా
- ఇంకా 3,48,221 మెట్రిక్ టన్నుల వరిధ్యానం కనిపించని వైనం
- అధికారులు అంచనా వేసిన ధాన్యానికి కొనుగోలు చేసిన ధాన్యానికి తేడా కనిపించని ధాన్యంపై తీవ్ర చర్చ



2లో..

## మేడిగడ్డ బ్యారేజీపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తాం

**మంథని - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం వృధా చేసిందని కేవలం పేరుకోసమే రాజకీయంగా లబ్ధిపొందటానికి ఆలోచించి తుగ్లక్ పాలనలాగా కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం అక్రమంగా సంపాదించుకుందని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

2లో..

- ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తాం
- కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్లు దోచుకున్నారు
- మేడిగడ్డ బ్యారేజీ వద్ద అధికారుల సమీక్షలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## అదునుచూసి.. చైర్మన్‌గిరిపై అవిశ్వాసం పెట్టిన 21 మంది కౌన్సిలర్లు

**డిఆర్‌వోకు వినతిపత్రం అందజేత.. అటు నుండే అటే క్యాంపుకు బయలుదేరిన కౌన్సిలర్లు**



2లో...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాజకీయాలలో శాశ్వత శత్రువులు గానీ, శాశ్వత మిత్రులుగానీ ఉండరు అంటారు పెద్దలు.. అవకాశం వచ్చినప్పుడు అధికారం కోసం, అందనంత దూరనికైన అడుగులు వేయడమే రాజకీయం.

## యువత మన దేశ సంస్కృతి సాంప్రదాయలను కాపాడాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** మనదేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు (యువ కళాకారుల ఎంపిక) పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు.




2లో..

# మేడిగడ్డ బ్యారేజీపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తాం

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం మంథని నియోజకవర్గంలోని భూపాలపలి ్ల జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీని రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు బ్యారేజీలో కుంగిపోయిన పిల్లర్లను పరిశీలించారు. తొలుత ఇంజనీరింగ్ ఛీఫ్ మురళీధర్ అధికారులతో కలిసి ప్రాజెక్టుపైన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన తరువాత మంత్రులు కుంగిపోయిన ప్రాంతాన్ని సందర్శించారు. అనంతర అన్నారం బ్యారేజీ వద్ద పడ్డ బుంగలను పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ లక్షకోట్లతో నిర్మించిన కాళేశ్వరంప్రాజెక్టులోని మేడిగడ్డబ్యారేజీ కుంగిపోయినను అదేవిధంగా అన్నారం బ్యారేజీకి బుంగలు పడినను గత ముఖ్యమంత్రి కెసిఆర్ నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారని కనీసం దానిని చూడలేకపోయాడన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే వెలిలతే బ్యారేజీ దరిదాపుల్లోకి కూడ రానీయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన ప్రతివిషయం ప్రజలకు తెలియజేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో నిర్మించలపెట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టుతో తక్కువ ఖర్చుతో రాష్ట్రంలో సాగువిస్తీర్ణం పెరిగేవిధగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేయగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రిడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిందన్నారు. దీనితో ఎంత మేరకు ఆయకట్లు పెరిగిందో ప్రజలకుతెలియాలన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు రూ.38వేల కోట్లతో 16లక్షల ఎకరాలకు సాగునీరు అందించటానికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేయగా దానిని పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టునునిర్మాణం చేశారన్నారు. లక్ష కోట్లతో నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోతే ఏమాత్రం పట్టించుకోకుండా ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నాడన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపైన న్యాయవిచారణకు ఆదేశించారన్నారు. కాళేశ్వరంప్రాజెక్టు నిర్మాణాని సిడబ్ల్యూసి రూ.50వేల కోట్లకు అనుమతి ఇస్తే రూ.1.28లక్షల కోట్లకు నిర్మాణ వ్యయాన్ని పెంచారన్నారు. ఇంత ఖర్చుచేసినా బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో లక్ష ఎకరాలకు కూడ సాగునీరు అందించలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించిన రరూ.9వేల కోట్ల విద్యుత్ బకాయిలను గత ప్రభుత్వం చెల్లించలేదని అదేవిధంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి వెయ్యికోట్ల మోటర్లకు నాలుగు వేల కోట్ల బిల్లులు రాసుకని తీసుకున్నారని ఆ మోటర్లు ఇతర దేశాల్లో అసెంబ్లింగ్ ద్వార తయారు చేసినవని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ కాళేశ్వరం ప్రాజెక్టును కేవలం రాజకీయంగానే చూసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం ఏనాడు ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్రాన్ని అడుగలేదన్నారు. బిఆర్‌ఎస్, బిజెపి ప్రభుత్వాలు కాళేశ్వరం గురించి ఆలోచించలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి వివరించాడని ఆయన అన్నారు. ఇరిగేషన్ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేవిధంగా కసరత్తు చేస్తున్నామని ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా ఉంటుందన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును తిరిగి నిర్మాణం చేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకుసాగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తిరిగి ఉపయోగంలోకి



తీసుకరావటానికి నిపుణులతో సమీక్షించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఏరియల్ ద్వార ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు...** మేడిగడ్డ బ్యారేజీకి వచ్చే ముందు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు హెలికాప్టర్‌లో కాళేశ్వరం ప్రాజెక్టును ఏరియల్‌ద్వార పరిశీలించారు. బ్యారేజీ చివరి వరకు మహారాష్ట్ర సరిహద్దు వరకు వెళ్లి బ్యారేజీని పరిశీలించారు.

### బ్యారేజీకి జరిగిన నష్టాన్ని ఏజెన్సీతో కట్టించాలి

### - రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి జరిగిన నష్టాన్ని పూర్తిగా సంబంధిత ఏజెన్సీ తోనే రికవరి చేయాలని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన తరువాత ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఏమిజరిగిందో ప్రజలకు తెలియజేయాల్సి న భాద్యత కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఉందన్నారు. వైఎస్ హయాంలో ప్రారంభించిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తే ఈ సమస్య ఉండేది కాదన్నారు. రిడిజైన్‌పేరుతో కెసిఆర్ లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ప్రజల సొమ్మును దోచుకున్నారని అయన అన్నారు. ఈ ప్రాజెక్టుపైన పూర్తి స్థాయిలో విచారణ జరిపి దోషులను శిక్షంచాలని ప్రజల సొమ్మును తిరిగి రాబట్టాలన్నారు. ఏజెన్సీ సంస్థలు టెండర్లపైన ఉన్న ఆసక్తి నిర్మాణం పైన ఎందుకు చూపలేదన్నారు. వీటన్నింటికి గత ప్రభుత్వం ఏజెన్సీలు ప్రజలు సమాదానం చెప్పాలన్నారు.

### భాద్యులైన వారిని చట్టపరంగా శిక్షించాలి

### - రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు ఎంటి వారైనను వారిని వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మేడిగడ్డ బ్యారేజీని మంత్రులతో కలసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును తన జేబు సంస్థగా గత ప్రభుత్వం చూసిందని నాణ్యలోపంతో బ్యారేజీలనను నిర్మించిందని దీనిపైన పూర్తిస్థాతయిలో విచారణ జరిపి భాద్యులను శిక్షించాలన్నారు. అదేవిధంగా ప్రజాధనాన్ని తిరిగి రాబట్టాలన్నారు. రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్బంగా పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లను చేశారు.

# అదునుచూసి.. చైర్మన్‌గిరిపై అవిశ్వాసం పెట్టిన 21 మంది కౌన్సిలర్లు

మొదటి పేజి తురువాయి..

ఇక్కడ అక్షరాల అన్నంత పనైంది.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటిలో శుక్రవారం 21మంది వార్డు కౌన్సిలర్లు, ఏకగ్రీవంగా తీర్మానించుకుని, ముందుగా ఏర్పాటు చేసుకున్న వాహనాలలో కరీంనగర్ జిల్లా కేంద్రం కలక్టరేట్ చేరుకుని, 23వ వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావుపై 21మంది కౌన్సిలర్లు సంతకాలు పెట్టిన అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని జిల్లా డిఆర్‌వో పవన్‌కుమార్ సమూహికంగా అందజేసారు. కౌన్సిలర్లు డిఆర్‌వోకు ఇచ్చిన వినతి పత్రంలో.. చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావుపై పలు ఆరోపణలు చేసారు. చైర్మన్ రాజేశ్వర్‌రావు పాలకవర్గానికి ఎలాంటి సమాచారం లేకుండా సొంత ఎజెండా తయారు చేసుకుని, చేయని పనులకు బిల్లులు పెట్టి రికార్డు చేసారని, డిజీల్, బ్లీచింగ్ పౌడర్ ఖర్చుల పేరిట ఎక్కువ మొత్తంలో బిల్లులు పెట్టి డబ్బులు డ్రా చేయడం జరుగుతుందని, పట్టణ ప్రగతి నిధులు, వార్డులలో చేయని పనులకు రికార్డులు చేయించి, బిల్లుల మొత్తాలను డ్రా చేసుకోవడం జరుగుతున్నదని, ప్రతి యేటా పట్టణంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ, దసరా, గణేష్ నిమజ్జనం టెండర్లను పిలవకుండానే చైర్మన్ పనులు చేసుకుని, రికార్డు చేయించుకుని, లక్షల రూపాయలు డ్రా చేసుకున్నట్లు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణ పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా జమ్మికుంట పట్టణంతో పాటు మండల పరిధిలో ప్రజాపరిపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరుగుతుండగా, జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టిన సంఘటన మండలంలో దావణంగా వ్యాపించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంట మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మొత్తం 30 మంది సభ్యులు ఉన్నారు. సంవత్సర కాలం నుండే చైర్మన్‌గిరిపై ముగ్గురు కౌన్సిలర్లు కన్నువేసారు. ప్రధానంగా ఒక కౌన్సిలర్ బాహటంగా ముందుకు వచ్చి, మిగిత తోటి కౌన్సిలర్లందరిని ఏకతాటిపైకి తీసుకురావడంలో కృతకృత్యుడయ్యాడు. మరోక కౌన్సిలర్ ఒక ఏడాది కోసం ఎంత మొత్తం ఖర్చు అయిన పర్వలేదు.. తాను మున్సిపల్ చైర్మన్ కావాలన్న ఆకాంక్షతో వెనుకాల ఉండి, రాజకీయంగా పావులు కదిపారు. తీరా సీన్ వేదికపైకి వచ్చాక పావులు కదిపిన వ్యక్తి అదృష్యం కాగా, మరో కౌన్సిలర్ దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, వ్యయ, ప్రయాసాలకు ఓర్చి అవిశ్వాస తీర్మాణ తతంగాన్ని ముందుకు నడిపించారు. అక్షరాల జమ్మికుంట మున్సిపాలిటీలో చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం.. అన్న కథనం శుక్రవారం ప్రచురించడం జరిగింది. అన్నట్లుగానే కలక్టర్ ఎదుట హాజరుకావడానికి నేడో.. రేపో.. అని వివరించడం జరిగింది. అక్షరాల శు క్రవారం అన్నట్లుగానే అవిశా ్వస ఘట్టం రూపుదాల్చుకున్నది. అవిశ్వాసానికి వినతిపతర్ం సమర్పించడానికి వెళ్లిన కౌన్సిలర్లతో చైర్మన్, వైస్ చైర్మన్‌తో ఉన్న మిగిలి ఉన్న కౌన్సిలర్లు, మద్దతు దారులు కలక్టరేట్ సమీపాన ఉన్న శ్వేత హోటల్ వద్ద అవిశ్వాసాన్ని అడ్డుకోవడానికి ఇరువర్గాల మధ్య వాగా ్వదం జరిగినట్లు పోలీసుల జోక్యంతో సమస్య సద్దుమనిగినట్లు తెలియవచ్చింది.

**అటు నుండి అటే.. కౌన్సిలర్లతో క్యాంపు రాజకీయాలు..** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావుపై అవిశా ్వసం ప్రకటిస్తూ డిఆర్‌వోకు వినతిపత్రం సమర్పించిన 21మంది కౌన్సిలర్లు ముందస్తుగా వేసుకున్న పథకం ప్రకారం అవిశా ్వసం నోటీస్ మున్సిపాలిటీకి వచ్చే వరకు కౌన్సిలర్లు చేజారిపోకుండా వారిపై ఎవ్వరి రాజకీయ ఒత్తిళ్ల పడకుండా వారిని భద్రత వలయంలో కాపాడుకోవడానికి 21మంది కౌన్సిలర్లను క్యాంపుకు హైద్రాబాద్‌కు కరీంనగర్ నుండి అటు నుండి అటే..క్యాంపుకు వెళ్లినట్లు ప్రభాతవార్తకు తెలియవచ్చింది.

**ఎమ్మెల్యే కౌశిక్.. జోక్యం చేసుకున్న ఫలితం లేకపోయింది..** జమ్మికుంట మున్సిపాలిటీలో జరుగుతున్న తతంగం మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ఆయన కూతురు వివాహం గురువారం ఉదయం 8గంటల ప్రాంతంలో జరుగుతుండగా, ఈ అవిశ్వాస తీర్మాణ తతంగం బుధవారం సాయంత్రం నుండి గురువారం ఉదయం 7గంటల వరకు కౌన్సిలర్లతో మంతనాలు పూర్తయ్యాయి. సాయంత్రం 5గంటల వరకు మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావుకు గానీ, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి గానీ, ఈ విషయం తెలియకపోవడం శోఛనీయం.. గురువారం సాయంత్రం తెలుసుకున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిలు రంగ ప్రవేశం చేసి, తెల్లవారు 3గంటల నుండి ఉదయం 8గంటల వరకు అవిశ్వాస పత్రంపై సంతకాలు పెట్టిన పలువురు కౌన్సిలర్లను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కలుసుకుని వారిని బుజ్జగించి, ప్రాధేయపడినప్పటికి ఎలాంటి ఫలితం లేకపోయింది. "చెరువులు నీరు చెరువెనుక పడినాక.. ఊరు నిద్రలేచినట్లు" బిఆర్‌ఎస్ నేతల పనితీరు అలాగే ఉండిపోయింది.

# యువత మన దేశ సంస్కృతి సాంప్రదాయలను కాపాడాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతో గానో దోహదపడతాయన్నారు. కళాకారులు మన జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలోకి తీసుకువెళ్లాలని చెప్పారు. దేశానికి యువత వెన్నెముక అని యువత తలుచుకుంటే సాధించనది ఏమి లేదని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. స్వామి వివేకానందుని ఆశయాలను, ఆదర్శాలను యువత మరువ రాదని అన్నారు. జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజావీరు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా స్థాయ యువజన ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జాతీయస్థాయిలోకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి యువజన సంఘాల ప్రతినిధులు మెమొంటో జ్ఞాపిక ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది. అనంతరం జిల్లా యువ కళాకారు ఎంపిక పోటీలను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత రెండ్ల కళింగ శేఖర్, రాష్ట్ర యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్, పల్లవి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వొడ్నాల రాజు, యువజన ప్రతినిధులు బోనాల సంపత్, సంగం రాధాకృష్ణ, జల్లోజు శ్రీనివాస్, అఫ్రోజ్, న్యాయ నిర్ణేతలు, కళాకారులు పాల్గొన్నారు.

# సిడిపబ్ల్యూ స్కీమ్ అగ్నిమాపక కేంద్రాన్ని పునరుద్దరించండి

మొదటి పేజి తురువాయి..

2004-09 మధ్యకాలంలో జగిత్యాల రాయికల్ బీర్‌పూర్ ప్రాంతాల్లోని గ్రామీణ ప్రాంతానికి శుద్ధి చేసిన నీరు సరఫరా చూసేందుకు సిపిడబ్ల్యూ స్కీం ఏర్పాటు చేశామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరు అందిస్తామని అప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధిచేసిన నీరు సరఫరా చేసే సిపిడబ్ల్యూ స్కీంలను మూసివేశారు. దశాబ్ద కాలంగా సిపి డబ్ల్యూ స్కీం నిలిచిపోవడంతో యంత్ర సామాగ్రి ఫిల్టర్ బెడ్లు అన్ని మూలనపడ్డాయి.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు శుద్ధిచేసిన నీరు అందించేందుకు మూసివేయబడిన సిపిడబ్ల్యూ స్కీములు పునరుద్దరనకు జగిత్యాల మండలం 150 లక్షలు రాయికల్ మండలం 150 లక్షలు బీర్‌పూర్ మండలం 190 లక్షలు అవసరమవుతాయని ప్రాథమిక అంచనాలు రూపొందించామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి వివరించారు.గతంలో రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రంతో రాయికల్ బీర్‌పూర్ సారంగాపూర్ మల్లాపూర్ తదితర మండలాల్లో అగ్నిమాపక ప్రమాదాలను నియంత్రించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉండేది.రాయికల్ అగ్నిమాపక కేంద్రాన్ని నిలిపి వేయడంతో జగిత్యాల అగ్నిమాపక కేంద్రానికి 40-50 కిలోమీటర్ల పరిధిలో విస్తరించబడిన గ్రామాల్లో ప్రకృతి వైపరీత్యాలు,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు జగిత్యాల అగ్నిమాపక కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.రాయికల్ మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కావాల్సిన అన్ని సదుపాయాలు ఉండడంతో పాటు స్థానికులు కూడా సహకరిస్తారని,రాబోయే వేసవిలో అగ్ని ప్రమాదాల నుండి నివారణకు తక్షణమే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.జగిత్యాల నియోజకవర్గంలో సిపిడబ్ల్యూ స్కీం పునరుద్దరించేందుకు ఐదు కోట్లు నిదులు మంజూరు చేయడంతో పాటు రాయికల్‌లో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరగా, సిఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. జగిత్యాల నియోజకవర్గంలో సిపిడబ్ల్యూ స్కీం పునరుద్దరించేందుకు ఐదు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో పాటు రాయికల్‌లో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరగా సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు.

# ఖరీఫ్ వరిధాన్యం ఎక్కడ..?

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లాలో నీటి సౌకర్యం ఎక్కువగా ఉండడంతో రైతులు వరి పంట ఎక్కువగా సాగు చేశారు. జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో వరి పంట రైతులు మూడు లక్షల 50 వేల ఎకరాలలో వరిపంట సాగు చేశారు.వాతావరణం అనుకూలించడంతో వరిధాన్యం దిగుబడి ఎక్కువగానే వచ్చింది.జిల్లా వ్యవసాయ అధికారి లెక్కల ప్రకారం జిల్లాలో 6 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి వచ్చిందని అంచనా వేశారు.దీంతో జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 417 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.అందులో 134 ఐకెపి 282 ప్రాథమిక సహాకార సంఘాల ద్వారా ఒకటి మెప్మా ధ్వారా ధాన్యం కొనుగోలు చేశారు.కాగా ఇప్పటి వరకు 131 ఐకెపి 255 సహకార సంఘాల ద్వారా ఒకటి మెప్మా ద్వారా 300303 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి ధాన్యం కేంద్రాలను మూసివేశారు.ఇంకా 30 కొనుగోలు కేంద్రాలు ధాన్యం కొనడానికి సిద్దంగా ఉండగా 1476 మెట్రిక్ టన్నుల వరిధాన్యం అమ్మకానికి వస్తుందని అధికారులు అంచనా వేశారు.కాగా ఇప్పటి వరకు బాగా ఉన్నప్పటికీ రైతులు పండించిన 6 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 300303 ధాన్యం కొనుగోలు చేయగా,ఇంకా ఒక వెయ్యి 2476 మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి వస్తుందని అధికారులు అంచనా వేయగా,ఇంకా 3,48,221 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ఎక్కడికి వెళ్లిందో ఎవరి కొనుగోలు చేశారో చర్చ తీవ్రంగా జరుగుతున్నది.ఈ నేపథ్యంలో వరి ధాన్యాన్ని అడ్తి దారులు,కమిషన్ ఏజెంట్లు కొనుగోలు చేశారనుకుంటే ఇప్పటికీ వాణి జపాన్ల శాఖకు ఎలాంటి జిఎస్టి కట్టలేదని,అగ్రికల్చర్ మార్కెట్‌లో 1 సేస్ ఫీజు కట్టలేదని తెలిసింది.అడ్జిదారులు కమిషన్ ఏజెంట్లు ధాన్యం కొననప్పటికీ ధాన్యం కేంద్రాలకు ధాన్యం విక్రయానికి రానప్పటికీ వరిధాన్యం ఎవరూ కొనుగోలు చేశారు ఎక్కడికి పంపించారు తెలియని పరిస్థితి నెలకొంది.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలోని 11 గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయానికి సంబంధించి 24 మందికి చెక్కులను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్ర మంలో భాగంగా ముత్యంపేట, లంబా డిపల్లి, తాటిపల్లి గ్రామా లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. తహశీల్దార్ మునిం దర్, ఎంపిడివో వెంకటేశం, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనాథ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షులు ఆదిరెడ్డి, లక్ష్మా రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్, నేరల సతీష్ రెడ్డి, వినయ్, బలవం తపూర్, లంబాడిపల్లి సర్పంచులు గడికొప్పుల రమేష్, కట్కూరి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు వెల్మ కృష్ణారెడ్డి, కంచర్ల లక్ష్మణచారి, సింగిల్ విండో డైరెక్టర్ సంత ప్రకాష్ రెడ్డి, లంబాడిపల్లి మాజీ సర్పంచ్ ముత్యాల నరసింహా రెడ్డి, శనిగరపు తిరుపతి, రామాంజనేయులు, హరినాథ్ పాల్గొన్నారు.

# బసంతనగర్‌లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని బసంతనగర్‌లో శుక్రవారం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. పాలకుర్తి తహశీల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల కోసం గ్రామానికి చెందిన అర్హులైన అందరు తమ దరఖాస్తులు అందజేశారు. ప్రజల రద్దీని తట్టుకునేందుకు పాలక పక్షంతో కలిసి అన్ని ఏర్పాట్లను చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాకుండా విశాలంగా ఉండే రాంమందిర్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఉండేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసి టెంట్‌లు వేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది పలువురి అప్లికేషన్లు నింపి సహాయ సహకారాలు అందించారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు దగ్గరుండి తమ తమ వార్డులకు చెందిన వారిచే అర్జిలను దాఖలు చేయించారు. బసంతనగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, మాజీ సర్పంచ్ పర్శవేని శ్రీనివాస్, ఎంపిట షబ్బీర్ పాషా, పంచాయతీ కార్యదర్శి నరేష్, బసంతనగర్ ఎస్ఐ వెంకటేష్, డిపిఓ శివ, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**అన్ని గ్రామాల్లో అభయ హస్తం దరఖాస్తు ఫారంల కొరత...**

ప్రజా పాలనకు సంబంధించి ప్రజలు దరఖాస్తులు చేసుకునేందుకు సంబంధించిన అప్లికేషన్లు ఇంటింటికి వచ్చి ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఈ అప్లికేషన్ ఫారంల కొరత అన్ని గ్రామాల్లో కొట్టవచ్చినట్లు కనిపించింది. ఆయా గ్రామ పంచాయతీలు కొన్ని అపికేషన్లు పంపిణీ చేసినప్పటికీ ఇంకా కొరత ఏర్పడింది. మొదటిసారి దరఖాస్తు చేస్తుండటంతో పలు సార్లు తప్పులు దొర్లి కొన్ని అప్లికేషన్లు చెల్లకుండా పోయాయి. ఈ అవకాశాన్ని జిరాక్స్ సెంటర్ల నిర్వహకులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ఒక్కో దరఖాస్తుకు 20 నుంచి వంద రూపాయల వరకు అమ్ముడు పోయాయి. మరికొంత మంది ప్రైవేట్ వ్యక్తులు అప్లికేషన్లు నింపి ఇచ్చినందుకు కూడా భారీగా డబ్బులు వసూలు చేస్తున్న సందర్భాలు కొన్ని గ్రామాల్లో చోటు చేసుకున్నాయి. అప్లికేషన్ ఫారంతోపాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫొటోలు కూడా జతపరచాల్సి ఉన్నందున ఆయా జిరాక్స్ సెంటర్లు, ఫొటో గ్రాఫర్ల వద్ద రద్దీ కనిపించింది.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- తహశీల్దార్ శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట, తిమ్మాపూర్,చందుర్తి గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అనివార్య కారణాల వలన దరఖాస్తులు ఇవ్వలేని వారు ఈ నెల 6వ తేదీలోగా గ్రామ పంచాయతీలలో అందజేయవచ్చని తెలిపారు. 95శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ ప్రదీప్, సర్పంచ్‌లు సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, దుమ్ము అంజయ్య, అట్టపల్లి రమ్య, ఎంపిటిసి పులి రేణుక సత్యం, ఐకెపి ఎపిఎం రజిత, నాయకులు తిప్పని శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాస్ రావు, బత్తుల కమలాకర్ తదితరులున్నారు.

# మీ సంక్షేమం కోసం కృషి... సహకరించండి

పాలకుర్తి, ప్రభాతవార్త.

కార్మికుల సంక్షేమం కోసం తాము ముందుంటామని కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కేశోరాంలో కాంట్రాక్టు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. తమకు కార్మికులంతా సమనామని, తాము ఎప్పుడూ కూడా కార్మికుల పక్షాన చేసే పోరాటంలో ముందుంటామని, కాంట్రాక్టు కార్మికుల పక్షాన తాము పోరాడుతామని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులందరూ తమకు సహకరించాలని బయ్యపు మనోహర్ రెడ్డి కార్మికులకు సూచించారు. కార్మికులకు మేలు జరగాలంటే తమను గుర్తించాలని ఆయన కాంట్రాక్టు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగునూరి రమేష్, పోతుల ప్రసాద్‌తోపాటు పలువురు పర్మినెంట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ సాధారణ సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో 33 సాధారణ అంశాలు, 2 అడిషనల్ అంశాలకు గాను కౌన్సెల్ సభ్యులు 35అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం పదవ వార్డు కౌన్సెల్ సభ్యులు గాదె మాధవి పలు సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ పైపులు పునరుద్ధరించాలని, అదేవిధంగా సకాలంలో మంచినీరు అందించాలని కౌన్సెల్ సమావేశంలో కోరారు. అదేవిధంగా రంగంలోపల్లిలోని సంబంధించిన శ్మశాన వాటికలో సరైన వసతులు కల్పించాలని కౌన్సెల్ సభ్యులను కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కౌన్సెల్ సభ్యులకు ప్రత్యేక ధనవ్యాదుల తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ నాజిమీన్ సుల్తానా మోబిన్, మెనేజర్ శివ ప్రసాద్, కౌన్సెలర్లు నూగిల్ల మల్లయ్య, పస్తం హనుమంతు, సుదమల్ల అమ్రేష్, భూతగడ్డ సంపత్, సభ్యులున్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**- 6 గ్యారంటీల కొరకు అందరూ దరఖాస్తు చేసుకోవాలి**

ఓదెల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలలో భాగంగా అభయహస్తం 6 గ్యారంటీల అమలు పథకాన్ని ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో శుక్రవారం దరఖాస్తు ద్వారా ప్రజల నుండి స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి గ్రూపు లావణ్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ప్రతి ఒక్క పేదవాడికి అందజేస్తామని, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తారని, అదే విధంగా అప్లికేషన్లు ప్రతి ఒక్కరు పెట్టాలని, ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణలో అందరూ భాగస్వాములు కావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్స్ అధికారి, ఓదెల మండల స్పెషల్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, తహశీల్దార్ కె. యాకన్న, సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య, ఆర్ఐ రాజేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ కేంద్ర బృందం పర్యటన

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని కుక్కలగుడూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సమన్వయ కేంద్ర కమిటీ సభ్యులు శుక్రవారం పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లాలో కూడా ఈ కార్యక్రమం జోరుగా సాగుతుంది. ఇందులో భాగంగానే శుక్రవారం కుక్కగుడూర్ గ్రామంలో కేంద్ర బృందం పర్యటించింది. ఎంఓహెచ్ఎఫ్‌డబ్ల్యూ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ సుశీల్ విమల్, ఎంఓహెచ్ఎఫ్‌డబ్ల్యూ కన్సల్టెంట్ దివ్యాని, ప్రోగ్రాం ఆఫీసర్, కుటుంబ సంక్షేమం, ఆరోగ్యం కమిషనర్, ఎన్‌టిఇపి అధికారి టివిఎస్ రంజిత్ బాబు తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను తమ ప్రచార యాత్రలో భాగమైన స్క్రీన్‌పై చూపిస్తూ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ సేకరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి పేర్కొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాము

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట**

ఎలిగేడు,ప్రభాతవార్త :




కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రజలకు కాంగ్రెస్ పాలన మార్కు చూపిస్తున్నా మన్నారు. ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల వరకు ఉచిత వైద్యం గృహ జ్యోతి మహాలక్ష్మీ రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు ప్రజాపాలన సభలో స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను అందజేస్తామ న్నారు. గ్రామాల్లో ప్రతి దరఖాస్తు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రేషన్ కార్డులేని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 6 వరకు గ్రామాల్లో 740 దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు సరిపోతుందని తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి సుల్తాన్‌పూర్ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఎంపీపీ స్రవంతి,సర్పంచి హర్షణ,పెళ్లి వెంకటేశ్వరరావు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక,జిల్లా సహకార అధికారి శ్రీమాల,ఉపసర్పంచి హరీష్, ఉపసర్పంచ్ఫ ఫోరం మండల అధ్యక్షుడు కోరికంటి వెంకటేశ్వరరావు,తహసీల్దార్ స్వర్ణ,మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో,ఎంపీవోలతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేస్తాం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలలో పాల్గొన్నారు. గ్రామ సభలలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖా స్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని, గ్రామంలోని ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆరు గ్యారంటీలను బాధ్యతా యుతంగా అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం వంటి రెండు పథకాలను అమలుచే శామని,మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచి ఆరుగ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. యాసంగి సీజన్ నుంచి రైతులకు ధాన్యం తరుగు జర్గకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే మండలంలోని రైతులకు చివరి ఆయకట్టువరకు నీరు అదేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం కింద మహాలక్ష్మీ,రైతు భరోసా,గృహ జ్యోతి,చేయూత ఇందిరమ్మ ఇండ్ల పథకాల కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని,గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావాల్సి న పథకాలకు దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,సర్పంచ్ దొంకెన విజయ మొగిలి,ఎంపీటీసీ కొల్లూరి రమ రాయల్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేణి సదయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్,తహసీల్దార్ జాహెద్‌పాషా,ఎంపీడీవో రామ్మోహనచారి,ఎంపివో గోవర్ధన్, కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేస్తాం

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

శంకరపట్నం, ప్రభాత వార్త:



నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వ పక్షాన నెరవేస్తామని నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని చింతగట్టు, అర్కండ్ల, అంబాల పూర్, ఆముదాలపల్లి గ్రామాలలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆముదాలపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.... గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, నియోజక వర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిర్మాణం చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను డబ్బా ఇండ్లని చెప్పిన మాజీ సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. గత ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న పథకాలను ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలంటే కనీసం రెండు నుండి మూడు వందల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వచ్చేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచితంగా దరఖాస్తు ఫాంలను అందజేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను, ప్రజల సమస్యలను తీర్చడం కోసమే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఆరు గ్యారంటీల పథకాలను లబ్ధిదారులు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని, ఇచ్చిన హామీలను తప్పక నెరవేస్తుందని పేర్కొన్నారు. ప్రజాపాలనలో లబ్ధిదారుల నుండి వచ్చిన దరఖాస్తులు 1326 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసిన లారీ క్లీనర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖని చంద్రబాబు కాలనీకి చెందిన రాగుల రాజు (39) అనే లారీ క్లీనర్ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం అంత్యక్రియలు జరిగాయి. మరణించిన రాజు నేత్రాలను దానం చేస్తే, ఇద్దరికి కంటి చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు గోదావరిఖని జిజిహెచ్ ఆసుపత్రిలోని ఎల్వీప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ బాలు అవగాహన కల్పించారు. స్పందించిన కుటుంబ సభ్యులు రాజును కోల్పోయిన దుఃఖంలో కూడా ఇద్దరికి చూపును ఇవ్వడానికి ఆయన నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. నేత్రాలను సేకరించిన బాలు, వాటిని హైదరాబాద్‌కు తరలించారు. నేత్రదాత తల్లిదండ్రులు లక్ష్మి భూమయ్య, భార్య వాణి, తమ్ముడు శ్రీకాంత్, చెల్లె బావ జ్యోతి కిరణ్‌లు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, ప్రతినిధులు అభినందించారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ధూళికట్ట అమ్లెట్ గ్రామమైన నేతకాని పల్లె గ్రామానికి చెందిన దుర్గం అంజయ్యకు చెందిన ఆవుమేత కోసం వెళ్లగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఫీజులు తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. 60 వేల విలువ గల ఆవు మృతి చెందడంతో బాధితుడు కన్నీరుగా విలపించాడు. విద్యుత్ అధికారులు న్యాయం చేయాలని కోరారు.

# విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడరా

ఎలిగేడు,ప్రభాతవార్త :



విద్యుత్ శాఖలతో మనుషుల ప్రాణాలు గేదెలు,బర్రెల ప్రాణాలు పోయిన విద్యుత్ అధికారులను నిర్లక్ష్యం వీడడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ షాకలతో వైర్లు తెగిపడి భార్యభర్తలు మృతి చెంది వారి పిల్లలు అనాధలుగా మారిన విద్యుత్ షాక్‌లతో కుటుంబాలు రోడ్డున పడుతున్న విద్యుత్ అధికారులు మొద్దు నిద్ర వదలడం లేదనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.డ్యూటీకి వస్తున్నావా జీతాలు వస్తున్నాయా అనే తప్ప బాధ్యతగా విధులు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ధోరణి లేదని పలువురు ఆరోపిస్తున్నారు.న్యాతకానీపల్లిలో విత్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఫీజులు కిందికి ఉండడం వల్ల మేతకు వెళ్లిన ఆవు మృతి చెందడంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణమని ఆరోపణలు ఉన్నాయి. పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎలా పనిచేస్తున్నారో చూడకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంతమంది ప్రాణాలు బలి అయితే విద్యుత్ అధికారులు మొద్దు నిద్ర వదులుతారు వేచి చూడవలసిందే.

# ఉపాధిహామీ పథకంలో పని ఒకరు చేస్తే పైసలు మరొకరిపై జమ

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన సిరవేణి రాజయ్య తండ్రి రాయమల్లయ్య అనే కూలి వాసన్ వార్డుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తే,నెలల గడుస్తున్న డబ్బులు పడడం లేదని అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగి ఫలితం లేదని వాపోయాడు.ఇలా ఎందుకు జరిగిందని అధికారులను అడగగా ఇతని పేరు జంగం రాజయ్య మృతి చెందిన వ్యక్తిపై డబ్బులు పడ్డాయని వివరాలు తెలియజేశారు. ఇలా ఎంక్వయిరీ చేయడానికి కొన్ని నెలలు పట్టిందని రాజయ్య తెలిపారు. నేను పనిచేసిన డబ్బులను త్వరగా ఇప్పించాలని సంబంధిత అధికారులు నాకు న్యాయం చేసి డబ్బులు ఇప్పించగలరని రాజయ్య కోరుతున్నారు.

# సృజన కుటుంబానికి అండగా పోరాటం చేస్తాం

**-రూ.10వేలు ఆర్థిక సాయం అందజేత**

**-రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్(ప్రభు)**

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన మార సృజన అనే డిగ్రీ విద్యార్థి ఇటీవల నగునూరులోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకొని మృతిచెందింది. శుక్రవారం టీజేపీఎ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్(ప్రభు) మృతురాలి తల్లిదండ్రులు జీవితలక్ష్మీనారాయణను, వారి కుటంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా సృజన చిత్రపఠానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబానికి 10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సృజన మృతిక గల కారణాలు ప్రాథమికంగా తెలుసుకొని న్యాయపోరాటం చేస్తు వారికి న్యాయం జరిగే వరకు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సృజన ఆత్మహత్యకు గల కారణం ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు. మృతురాలు సృజన తల్లిదండ్రులకు తెలంగాణ సాంఘీక సంక్షేమ సంస్థలో అధికారులతో మాట్లాడి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగం ఇచ్చేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీజేపీఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి జిల్లా కరీంనగర్ జిల్లాల ఇంచార్జి దార మధు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీడి.వెంకటస్వామి, జిల్లా కోశాధికారి సదిరపు శంకర్ పాల్గొన్నారు.

# ఆటలలో గెలుపోటములు సహజం

**-పట్టుదలతో కృషిచేస్తేనే విజయం**
**-ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





ఆటలలో గెలుపోటములు సహజమని పట్టుదలతో మళ్లీ కృషి చేస్తే విజయం సాధించవచ్చునని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ,పిజి కళాశాలలో జగిత్యాల జిల్లా యువజన సర్వీసుల,క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు 2024 ముగింపు కార్యక్రమంలో పాల్గొని వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానంచేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, కల్చరల్ ఆక్టివిటీలో భాగస్వాములు కావడం గెలుపు కన్నా చాలా ముఖ్యమైనదని అన్నారు.భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి వివేకానంద స్వామి. స్వామివివేకానంద నేటి యువతకు ఆదర్శమన్నారు.యుజిసి 25 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.రెండు హాస్టల్‌లు ఒక ఆడిటోరియం మంజూరు అయిందన్నారు.ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు 5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.ప్రతి పూర్వ విద్యార్థి చదువుకున్న కళాశాలకు కొంత సహాయకంగా ఉండలన్నారు.జగిత్యాల పట్టణం విద్య,వైద్యానికి ఒక హబ్‌లా మారింది.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉంది.విద్యార్థులు వారి వారి రంగాల్లో రాణించాలని,అందులో నైపుణ్యం పొందాలని ఆకాంక్షించారు.జానపద గీతాలు సోలో జి.రజిత జానపద నృత్యం గ్రూప్లో టిఎస్ ఆర్ఎస్‌జె గర్ల్స్ తాటిపల్లి గీతంలో రేలారే గ్రూప్ అల్లిపూర్ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు.ఉపన్యాస పోటీల్లో దర్శిని ధర్మపురి,పోస్టర్ మేకింగ్‌లో జి.లక్ష్మణ్ రాయికల్ వ్యాసరచన పోటీలలో ఎస్.కీర్తి తాటిపల్లి విజేతలుగా నిలిచారు. విజేతలైన వారికి జనవరి 6న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఎలిగేటి రాజేంద్రప్రసాద్, ఎ.సతీష్.అనిల్‌రావు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్‌కెఎన్ ఆర్ పిజి అండ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరిగేలా అశోక్,తోట మల్లికార్జున్ మున్సిపల్ కౌన్సిలర్,పడాల విశ్వ ప్రసాద్ పిడి,లక్ష్మిరాం, నాయక్ పిడి,యువజన సంఘాల నాయకులు, బొడ్డు రాజేష్, చోలేశ్వర్, గడ్డం రమేష్, విక్రమ్‌రెడ్డి,జిల్లా యువజన,క్రీడల శాఖ సిబ్బంది లోకే రమేష్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి,హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు.. రూ.4 వేల చొప్పున జరిమానా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

దోపిడి,హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు,రూ.4 వేల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా 1వ అదనపు సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ తీర్పు వెలువరించారు.కేసు వివరాల్లో వెళ్లే జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి గ్రామంలో బిరుదుల హనుమక్క అనే వృద్ధురాలు 29/07/2021 రోజున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారనే సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.బిరుదుల హనుమక్క అనే వృద్ధురాలు వెల్దుర్తి,చుట్టు ప్రక్కల గ్రామాల వారికి అప్పుగా,డబ్బులు ఇస్తూ ఇలా ఇచ్చిన అప్పుల గురించి వాటికి గల వడ్డీల గురించి తీసుకున్న వారితో అడుగుతూ ఉండేది అప్పుగా డబ్బు తీసుకున్న వారితో అడుగుతూ ఉండేది అప్పుగా డబ్బు తీసుకున్న వారితో తరుచూ గొడవలు జరుగుతూ ఉండేవి అప్పు తీసుకున్న వ్యక్తులు బిరుదుల హనుమక్కను చంపి ఉంటారని మృతురాలి కుమారుడు బిరుదుల లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.సిఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అదే గ్రామానికి చెందిన భూమారాజం అనే వ్యక్తి హనుమక్క దగ్గర అప్పు తీసుకున్నట్లుగా ఆ అప్పు విషయంలో వృద్ధురాలు హత్య చేసినట్లు హత్యచేసి తన దగ్గర ఉన్న బంగారం,ప్రామిసరీ నోట్లను దొంగిలించినట్లుగా దర్యాప్తులో తేలడం జరిగింది.నిందితుడు ఆయన బొమ్మెన భూమరాజంను అరెస్టు చేసి కోర్టులో చార్జింగ్ దాఖలు చేయగా,పిపి మల్లేశం,కోర్టు మానిటరింగ్ అధికారి ఎస్సై రాజు నాయక్, కానిస్టేబుల్ కిరణ్,కోర్టు కానిస్టేబుల్స్ రామకృష్ణ, పలువురు సాక్ష్యులను ప్రవేశపెట్టగా న్యాయ మూర్తి,నిందితుడు అయిన బొమ్మెన భూమ రాజంకు జీవిత ఖైదుతో పాటు,రూ.4 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని,పోలీసులు,ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ,న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని,క్షణికావేశంలో చేసిన నేరాలకైనా,శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పీ సూచించారు.పై కేసులో నిందితునికి జీవిత ఖైదు పడటంలో కృషిచేసిన పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

**-ప్రజల వద్దకే ప్రజా పాలన**
**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల,ప్రభాతవార్త :



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పక్షాన నిర్వహిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.కొడిమ్యాల మండలంలోని పూడూర్, నాచుపల్లి,హిమ్మత్ రావుపేట, గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శుక్రవారం పాల్గొని ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ప్రజల అవసరాలను ప్రజల సమస్యలను తీర్చడం కోసమే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అర్హులైన ప్రజలందరూ అభయ హస్తం 6 గ్యారంటీల కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం చెప్పిన 6 గ్యారంటీల పథకాలు అమలు చేస్తామని అన్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగాఆ రావడంతో స్థానిక నాయకులు అధికారులు పుష్ప గుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో పద్మజ ఎమ్మార్వో రవికాంత్,ఎంపిపి స్వర్ణలత,జెడ్పిటిసి సభ్యురాలు ప్రశాంతి,పలు గ్రామాల సర్పంచులు పెద్ది కవిత,కృష్ణారావు, తిరుమలేష్,ఎంపిటిసిలు, ఉపసర్పంచ్ బండ లింగారెడ్డి,సింగిల్‌విండో చైర్మన్లు రవీంధర్‌రెడ్డి, నర్సింగరావు, రాజేంధర్,నాయకులు ప్రభాకం రెడ్డి, మహిపాల్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, మల్లేశం,నారాయణగౌడ్,జీవన్‌రెడ్డి,సునీల్‌రెడ్డి,నాగభూషణ్‌రెడ్డి, జితేంధర్‌రెడ్డి, శంకర్,గంగారావు, ముత్యంరెడ్డి,గోల్కొండ రాజు, పంచాయతీరాజ్, అధికారులు,నాయకులు కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :


జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన నూతనంగా ఎన్నికైన జగిత్యాల పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుచ్చయ్య,ప్రధాన కార్యదర్శి చెప్యాల సత్యం,కోశాధికారి సింహరాజు అరుణ్,పట్టణ యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి,నాయకులు రంగు రాజయ్య, బుషణం, రవి,అరవింద్,తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ప్రైవేటు సంస్థలకు బిల్లింగ్ కేటాయించడంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఆవరణలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయం రి.నెం 1745/2016 ఒక ప్రైవేటు సంస్థ కొరకు బిల్డింగ్ కేటాయించడంపై జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు సోషల్ వర్కర్ బాస ప్రకాష్ మాట్లాడుతూ జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఒక ప్రైవేటు సంస్థకు,ప్రజలకు ఉపయోగపడే బిల్డింగ్ ఇవ్వడం సబబు కాకపోవచ్చు ఒక ప్రైవేటు సంస్థకు ప్రభుత్వ బిల్డింగ్ ఇచ్చుటకు ఎలాంటి అనుమతి తీసుకున్నారో కూడా తెలియదు.మరి ఆ సంస్థలో ఎంత మంది మెంబర్స్ ఉన్నారో కూడా తెలియదు.ఆ సంస్థ ప్రజలకు ఏ విషయంలో మేలు చేస్తుందో తెలియదు.అలాంటి సంస్థలకు కేటాయించడం నిజంగా అధికారుల తప్పిదమే సార్ ఇప్పటికైనా ఆ ప్రైవేటు సంస్థను కాలి చేయించి ప్రభుత్వం కార్యాలయం కోసం ఉపయోగించాలని బాస ప్రకాష్ సోషల్ వర్కర్ సెల్ నెంబర్ 9618635682 పేర్కొన్నారు.

## నేటి మెగాలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కేసుల సత్వర పరిష్కారానికై నిర్వహిస్తున్న మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిలప్ డిస్ట్రిక్ జడ్జ్ నీలిమ కోరారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వివిధ కేసుల్లో అపరిస్కృతంగా ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించడానికి మెగా లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నామన్నారు.నేడు (30 - శనివారం)న జగిత్యాల కోర్టులో నిర్వహించే మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొని విలువైన సమయం,డబ్బులు ఆదా చేసుకోవాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జ్ నీలిమ కోరారు.

## తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్‌ను కలిసిన మాజీమంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కమిషనర్ ఆఫ్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి,మాజీ తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఎమ్మెల్యే అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాజేశంగౌడ్ ఎక్స్ మినిస్టర్ ఎమ్మెల్యే అసోసియేషన్ కోశాధికారి ఆంజనేయులు కలవడం జరిగింది.మాజీ ఎమ్మెల్యేల మందుల ఆలస్యంగా రావడం జరుగుతుందని తెలిసిన వెంటనే కమిషనర్ అజయ్ చొరవ తీసుకొని ఇట్టి ఆలస్యాన్ని తొందరంగా సమకూర్చాలని కింద అధికారులకు తెలియజేయడం జరిగింది.

మెట్‌పల్లి వార్త

# జాతీయ ఆరట్టులో అలరించిన పెద్దాపూర్ క్యాంపు గురుకుల బాలురు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మండలంలోని పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలకు చెందిన 51 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లా ధర్మారం ప్రధాన పట్టణంలో అక్కడి అయ్యప్ప స్వామి దివ్యక్షేత్రం సన్నిధి ప్రధాన అయ్యప్ప గురుస్వామి ఈశ్వర్ స్వామి, వారి బృంద అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మహా ఆధ్యాత్మిక ఆరట్టు మహోత్సవంలో శాస్త్రీయ సంగీత నృత్యాలతో భక్తులను పెద్దాపూర్ ఇంటర్ విద్యార్థులు జి.ప్రణీత్, బి.నితిన్, పి.అజయ్, కె.హరిచరణ్, జి.శశాంక్, టి. వివేక్, ఎ.ప్రణయ్‌తో పాటు 44మంది విద్యార్థులు వివిధ వేషాధారణలో అలరించారని ప్రిన్సిపాల్ కె.విద్యాసాగర్, ప్రముఖపద్య కవియాత్ర వాఖ్యాత, మల్లినాథ ధనూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్‌కార్యనిర్వాహక అధ్యక్షుడు, సంస్కృతో పన్యాసకులు బి.వెంకటేలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశములోని చెన్నై, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్యలో పెద్దాపూర్ క్యాంపు గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన 51 మంది విద్యార్థులు రెండు కిలోమీటర్ల మేర అక్కడి ఆరట్టు అధ్యాత్మిక శోభాయాత్రలో అలరించారని తెలిపారు. మెట్‌పల్లికి చెందిన నటరాజ నృత్య నిలయం నృత్య దర్శకుడు పచ్చిమట్ల భూపతిగౌడ్ ఉచిత నృత్య శిక్షణను ఇవ్వారాని, ప్రముఖ కళాకారుడు నవీన్ మేకప్ చేశారని, అబ్దుల్ ఖుదీర్ సహ నృత్యకారుడిగా సేవలను అందించినట్లు తెలిపారు. ఆరట్టు ఆధ్యాత్మిక శోభాయాత్రలో పెద్దాపూర్ క్యాంపు గురుకుల విద్యార్థులు వివిధ దేవుళ్ళ వేషాధారణలో ప్రదర్శించిన భక్తి, దేశభక్తి, జానపద, శాస్త్రీయ సంగీత నృత్యాలు అక్కడి ప్రజల, భక్తుల హృదయాలను ఆకర్షించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సుజాత, మహేష్, గణేష్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.

# అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5,6,7వ వార్డులలో, మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, బండలింగాపూర్, ఎస్ఆర్ తండా గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ మేరకు మెట్‌పల్లి, వెల్లుల్ల, బండలింగాపూర్ గ్రామాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారంట పథకాల అమలు ధ్యేయంగా ప్రజా పాలన కార్యక్రమంను సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందన్నారు. నిబద్ధతో పని చేసి అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. మెట్‌పల్లి పట్టణంలో 9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి బిజ్జారపు నితిష్ జువ్వాడిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, తహసీల్దార్ శేఖర్, ఎంపిపి మారు సాయిరెడ్డి, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ గూడూరి రజిని తిరుపతి, మాజీ ఎంపిపి తోగిటి అంజయ్య, నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్, అబ్దుల్ హఫీజ్, యామ రాజయ్య, జెట్టి లింగం, అంది మారుతి, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

కమిషన్లు కలెక్షన్లు ఉండవు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 34 మంది లబ్దిదారులకు 3 లక్షల 3.944 రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తన పేరు చెప్పి దళారి అవతారం ఎత్తి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హెచ్చరించారు.గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు అందలేదన్నారు.ఇప్పుడు అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.గత ఎమ్మెల్యేలు మాదిరిగా కమిషన్లు కలెక్షన్లు ఉండబోవని ఆయన హామీ ఇచ్చారు.ఎవరైనా లంచాలు అడిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఎమ్మెల్యేగా మొదటిసారి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనగా మండల అధికారులు,ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలత,ఎంపిడివో పద్మజ,ఎమ్మార్వో రవికాంత్,వైస్ ఎంపిపి ప్రసాద్,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి,మండల అధికారులు,పలు గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,రాజేశ్వరి లక్ష్మణ్,జగన్మోహన్‌రెడ్డి,నాయకులు, ప్రభాకర్‌రెడ్డి,చంద్రమోహన్‌రెడ్డి,జీవన్‌రెడ్డి,మైపాల్‌రెడ్డి,నారాయణగౌడ్,రాజేందర్,జితేందర్‌రెడ్డి,మల్లేశం,ముత్యం రెడ్డి,గోల్కొండ రాజు,గంగారావు,శంకర్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రభుత్వ అధికారులు నిబద్ధతతో పనిచేసినప్పుడే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు అందుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న జువ్వాడిమాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని గత ప్రభుత్వ హాయంలో పనిచేసినట్లు అధికారులు పనిచేస్తే కుదరదని పారదర్శకంగా పనిచేసి ప్రజలకు మరింత మేలు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం కూడా ప్రజలకు మేలు చేయడమేనని ఈ విషయాన్ని గమనించి అధికారులు పనులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేణి, ఉపసర్పంచ్ మహేష్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎల్లాల జలపతిరెడ్డి, రామగౌడ్, వాకిటి భూమరెడ్డి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూడూర్ మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి వినతిపత్రం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మండలంలోని పూడూర్‌ను 10 గ్రామాలను కలుపుకొని పూడూర్ మండలం ఏర్పాటు చేయాలని పూడూర్ మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నూతన మండలం ఏర్పడడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉంది అన్నారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూడూర్ మండలాన్ని ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా పూడూర్ మండల సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.పూడూర్ సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్‌రెడ్డి,సర్పంచ్ పెద్ద కవితరవీందర్,ఉపసర్పంచ్ బండ లింగారెడ్డి, రామస్వామి,రాజశేఖర్, అన్వేష్‌రెడ్డి,మల్లేశం,నాగభూషణ్‌రెడ్డి,ఐలయ్య,అజయ్‌రెడ్డి,శేఖర్,సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

# సాతారంలో ప్రజా పాలన కార్యక్రమం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని సాతారాం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన, అభయ హస్తం ఆయిదు గ్యారంటీల అమలుకై నిర్వహిస్తున్న గ్రామసభ నిర్వహించి దరఖాస్తులను శుక్రవారం స్వీకరించారు. ఈ మేరకు సర్పంచ్ బొడ్డు సుమలత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పొందుటకై గ్రామప్రజలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరసింగ్, ఎపిడి సురేష్, ఎంపిటిసి శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి వినోద్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

# కేజీవీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపై నడిపితే జరిమానాతో పాటు చర్యలు

-మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :




బిటి రోడ్లపై కెజీవీల్స్ తో ట్రాక్టర్‌లు నడిపితే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానా విధించబడునని మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామ శివారులో శుక్రవారం బిటి రోడ్డుపై కేజీవీల్స్ ట్రాక్టర్ నడుపుతూ వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని తగు చర్యల నిమిత్తం కోరుట్ల ఆర్టీఒకు అప్పగించినట్లు తెలిపారు.

# రాత్రి వేళ్ళల్లో బైక్‌లపై అనవసరంగా తిరగవద్దు

-డిఎస్పి రవీంధర్‌రెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జగిత్యాల ఎస్పి ఆదేశాల మేరకు మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణంలో ఆపరేష్ చాబు త్ర పేరుతో గురువారం రాత్రి 10.30 తరువాత రోడ్లపై తిరుగుతున్న సుమారు 30 మంది ఆకతాయిలను పట్టుకుని, వాళ్ళకు కౌన్సిలింగ్ ఇచ్చి వాహనాలను మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ సీజ్ చేశారు. అలాగే స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 8కేసులు రాసి, వాళ్ళ వాహనాలను సీజ్ చేసి వారిని స్థానిక కోర్టులో హాజరుపరిచారు. ఈమేరకు డిఎస్పి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి కేసు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి, ఎస్సై 2 రషీద్, ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పెద్దపల్లి వైపు మాజీ మంత్రి !?

**- పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న చంద్రశేఖర్**
**- సానుభూతి గాలి కలిసి వస్తుందన్న వాధనలు**
**- ఎస్సీ మాదిగలకు బలమైన పార్లమెంట్ కోట**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణలోని రాజకీయ పార్టీలు పార్లమెంట్ అభ్యర్థుల ఖరారుపై దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. గడిచిన వారం రోజులుగా అనూహ్యంగా మాజీ మంత్రి ఆగం చంద్రశేఖర్ పేరు తెరపైకి వచ్చింది. వాస్తవానికి చంద్రశేఖర్ 2019లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెద్దపల్లి పార్లమెంట్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయనే తిరిగి పార్లమెంట అభ్యర్థిగా దిగితే కాంగ్రెస్‌కు అనుకూలిస్తుదన్న ప్రచారం మొదలైంది. ఇక నిన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సర్కారుపై వ్యతిరేకత ప్లస్ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రంగంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులపై సానుభూతి వెల్లువెత్తడంతో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సొంతం చేసుకున్నది విధితమే. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మినహాయిస్తే, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఏడను స్థానాల్లోనూ ఆరుగురు అభ్యర్థులు వరుసగా ఓటమి నుంచి ఇప్పుడు గెలుపు బాట పట్టిన వారే. పెద్దపల్లిలో విజయ రమణా రావు రెండు సార్లు ధర్మపురిలో లక్ష్మణ్ కుమార్ నాలుగు సార్లు, రామగుండంలో మక్కాన్‌సింగ్ మూడు సార్లు, మంచిర్యాలలో ప్రేమ్ సాగర్ రావు, మూడు సార్లు బెల్లంపల్లిలో గడ్డం వినోద్ రెండు సార్లు, చెన్నూర్‌లో పోటీ పడ్డ వివేక్ పార్లమెంట్‌లో ఓడినవారే. ఇలా వరుసగా ఓటమి చెంది ఓటర్ల సానుభూతి నుంచి ఇప్పుడు భారీ విజయాన్ని నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వివేక్ తనయుడు గడ్డం వంశీని అభ్యర్థిగా నిలబెట్టే ప్రచారం జరుగుతున్నది. కానీ, పెద్దపల్లిలోనూ పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే రకమైన సానుభూతి చంద్రశేకర్ విషయంలో వ్యక్తమవుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ మంత్రి చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ పడి ఓటమి పాలైన విషయం విధితమే. తిరిగి చంద్రశేఖర్‌ను పెద్దపల్లి నుంచి బరిలో పెడితే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో విజయం సాధించడం ఖాయమని అంటున్నారు. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ పడి డాక్టర్ చంద్రశేఖర్ స్వల్ప తేడాతో ఓటమి చెందారు. దీంతో చంద్రశేఖర్ పెద్దపల్లికి వస్తారన్న ప్రచారం మొదలైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతో కీలక పాత్ర పోషించిన చంద్రశేఖర్ ఉద్యమం కోసం తన రాష్ట్ర మంత్రి పదవీని గడ్డిపోచలా వదులుకున్నారు. రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌లో డాక్టర్ చంద్రశేఖర్ ఉద్యమ నిర్మాణంలో కృషి చేశారని పేరు ఉన్నది. చంద్రబాబు నాయుడు పాలనలో, వైఎస్సార్ పాలనలో రెండు సార్లు కేబినేట్ మంత్రిగా పని చేసిన చంద్రశేఖర్ తెలంగాణ ఉద్యమం కోసం టిడిపికి, కెసిఆర్‌ను విబేధించి ఆ తరువాత బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే వికారాబాద్‌లో సమీకరణలు దెబ్బ తినడంతో అక్కడ కాంగ్రెస్ పార్టీలో గడ్డం ప్రసాద్ స్థిరపడిపోవడంతో జహీరాబాద్‌కు వెళ్లి ఓటమి చెందారు. అయితే పెద్దపల్లి ప్రాంతం ఎస్సీ పార్లమెంట్ రిజర్వ్ స్థానం కావడం, అందులో పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ మాదిగలకు బలమైన అనుకూల నియోజక వర్గంగా గతంలో సుగుణకుమారి నిరూపించారు. అదే పద్ధతిలో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చంద్రశేకర్‌తో ప్రయోగాలు చేశారు. కానీ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఒక్క శ్రీధర్‌బాబు మాత్రమే మంథని ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మిగిలిన ఆరు అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఓడిపోయి ఉన్నవి. ఓటమి నుంచి తేరుకోకముందే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో చంద్రశేఖర్ గెలుపు సాధించలేకపోయారని అభిప్రాయం ఉన్నది. ఇప్పుడు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో చంద్రశేఖర్‌ను బరిలో నిలిపితే మాదిగ ఓట్లతోపాటు కాంగ్రెస్ బలం ఏకపక్షంగా మారి సానుభూతితో చంద్రశేఖర్ వియం ఖాయమంటున్నారు. అయితే రాజకీయ ఎంట్రీ ఇస్తున్న వంశీ కంటే సానుభూతి కూడగట్టుకున్న చంద్రశేఖర్‌తో కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తుందన్న అభిప్రాయాలు కాంగ్రెస్ వర్గాల్లో ముఖ్యంగా ఎస్సీ మాదిగ వర్గాల్లో వినిపిస్తుంది.



# పంచాయతీ పోరు అనుమానమే..!

**-ఆశవాహుల్లో నెలకొన్న నిరాశ**
**-పార్లమెంట్ పోరు తర్వాతే పంచాయతీ ఎన్నికలు**
**-పంచాయతీ ఎన్నికలకు సిద్ధం చేస్తున్న అధికారులు**
**-పల్లెలో ఇప్పటి నుంచే ప్రచారం చేస్తున్న ఆశవాహులు**

కోనరావుపేట,ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పటిల్లో కనిపించడం లేదు. ఇప్పటి నుంచి పల్లెలో పంచాయతీ పోరులో నిలిచే ఆశవాహకులు ప్రచారానికి తెరలెపారు. ప్రజల మనుసులను గెలిపించుకునేందుకు ఇంటింటా తిరుగుతూ, తాము ఎన్నికల్లో నిలిస్తానని ప్రచారం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే గంపెడు ఆశతో అభ్యర్థులు ఉన్నారు. కానీ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలకు పోతామనే సంకేతాలు ఇవ్వడంతో ఆశవాహుల్లో నిరాశే మిగిలింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నేరవేర్చిన తర్వాతే ప్రజల్లోకి స్థానిక సంస్థల ఎన్నికలు తీసుక పోతేనే, పార్టీకి, కార్యకర్తలకు న్యాయం జరుగుతుందనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఆదిష్టానం ఉందనే భావన కలుగుతోంది.అందులో భాగంగానే వారం రోజుల పాటు గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కారం మార్గం చూపి, పంచాయతీ ఎన్నికలకు వెళ్లితే ఆశించినంతగా ఫలితాలు రాబట్టుకోవచ్చనే వ్యూహంలో ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా, అందులో గిరిజన తండాలు, జనభా తక్కువగా ఉన్న పల్లెలు సైతం గ్రామ పంచాయతీలుగా ఏర్పాడ్డాయి. వీటిల్లో యువత ఎన్నికల పోరులో నిలిచేందుకు ఇప్పటి నుంచే సన్నహాలు చేసుకుంటున్నారు.గత ప్రభుత్వం హయంలో 2019 జనవరిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు చేపట్టింది. 2024 ఫిబ్రవరి 1 వరకు పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియనున్నది. అయితే నిబంధనల ప్రకారం పదవి కాలం ముగియక ముందే 15 రోజులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు అధికార యంత్రాంగం అలాంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. కాగా పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కాగానే ఎప్పుడైనా ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఆవకాశం ఉందనీ, ఆ దిశగా అధికారులు ఏర్పాట్లకు సిద్ధమయ్యారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో విధులు నిర్వహించి, అధికారులు, సిబ్బంది వివరాలను సేకరించినట్లు తెలిసింది. జనవరిలో పంచాయతీ ఎన్నికలు పాత రిజర్వేషన్ ప్రకారం వెళ్లుతారని, లేక ఆ తర్వాత నిర్వహిస్తే రిజర్వేషన్‌లో మార్పులు జరుగుతాయనే ప్రచారం జోరుగా సాగింది. దీంతో ఆశవాహుల్లో మరింత ఉత్కంఠ నెలకొంది. లోక్ సభ ఎంపీల పదివి కాలం 2024 మేలో పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను కూడా పూర్తి చేసుకోంది. ఎన్నికలు నిర్వహించే సమయానికి ఆరు గ్యారంటీలను పూర్తి చేస్తే, ఫలితాలను ఎక్కువగా పొందవచ్చని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఎక్కువ స్థానాల్లో ఎంపీలుగా గెలుపొందితే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా వీలుంటుందనీ భావిసుస్తున్నట్లు ఉంది. ఆ తర్వాతే పంచాయతీ ఎన్నికలు వెళ్లేతే అప్పటికే, ఆరు గ్యారంటీలు పూర్తి చేసుకోని, ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంతో మరింతా ఫలితాలు పొందుతామని కాంగ్రెస్‌పార్టీ ఆదిష్టానం బావిస్తుంది. ఏది ఏమైనా పంచాయతీ ఎన్నికలు వాయిదా పడుతున్న నేపథ్యంలో ఆశవాహలకు మాత్రం నిరాశ తప్పడం లేదు.



# రాజన్న సిరిసిల్ల వార్త

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

### ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః





జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో హాజరయ్యారు.అనంతరం పాలకవర్గ సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చిన హామి ప్రకారం ఇంటి స్థలతో ఇండ్లను కూడా ప్రభుత్వం నిర్మించడానికి హామి ఇచ్చారు.జిల్లా ను అన్ని రంగాలలో అబివృద్ధి చేయలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉందని అన్నారు.ప్రభుత్వనికి ప్రజలకు మద్య వారదిగా ఉండి ప్రభుత్వం నిర్ణయాలను ప్రజల దృష్టికి తీసుకవెళ్లలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జయంత్, ప్రధానకార్యదర్శి ప్రవిణ్, రఘు,మహేందర్, దయానంద్, అల్లె రమేష్, అలీ,రమేష్, బాబు, సీనియర్ జర్నలిస్టు టివి నారయణ, రాచ లక్ష్మణ్, తడుక విశ్వనాథం,రాపెల్లి సంతోష్, ఉరడి మల్లికార్జున్, కాశినాథ్, ముత్యం మేడి కిషన్, రచ్చ మదు, టి9 ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు .

## మూడు గ్రామాలలో ప్రజా పాలన అభయ హస్తం ధరఖాస్తుల స్వీకరణ


పెగడపల్లి – ప్రభాతవార్త :

మండలంలోని మద్దులపల్లి, నంచర్ల, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న అభయ హస్తం పథకాల ఆమలుకై శుక్రవారం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధరఖాస్తు పూరించి గ్రామ సభలలో లేదా కార్యదర్శికి అందజేయాలన్నారు. ఎంపిడివో పుల్లయ్య, తహసీల్దార్ ఎంఎ ఫారూఖ్, ఎంపివో మహేంధర్, ఎస్ఐ సతీష్, సర్పంచ్‌లు గుర్రం అనూష మల్లారెడ్డి, గోలి మహేంధర్ రెడ్డి, ఇనుగండ్ల లక్ష్మి మోహన్‌రెడ్డి, ఎంపిటీసీ సభ్యులు గుర్రం స్వాతి తిరుపతి రెడ్డి, నంచర్లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఆయా గ్రామాల ఉప సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి విషయంలో ఎలాంటి అనుమానాలు వద్దు

- జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తాం
- అభివృద్ధి.. సంక్షేమం మాకు రెండు కండ్లు
- సాగునీటి రంగంలో పెండింగ్ పనులను పూర్తి చేస్తాం
- ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** అనుమానాలు, ఆందోళనలు వద్దు..విద్యా, వైద్యం, సాగునీరు, వంతెనలు ఇలా అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి కార్మిక, దార్మిక క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వతోముఖాబివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాలనను మరింత ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కొత్త ప్రభుత్వం, కొత్త ఆలోచనలతో ముందుకెళ్లే క్రమంలో కొలువుదీరిన మొదటి వారం రోజుల్లోనే ప్రజలకు ఉపయోగకరమైన ఆర్టిసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షలకు పెంపు హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మహలక్ష్మీ, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, తదితరు పథకాలకు సంబందించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఉచితంగా దరఖాస్తులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనివార్య కారణాల వలన ఈ రోజు దరఖాస్తు చేసుకోని వారు మున్సిపల్ కార్యాలయంలో అందజేయవచ్చున్నారు. మహిళా, మైనారిటీ, రైతు, బీసీ, దళిత డిక్లరేషన్‌లో పెర్కొన్నట్లు వంద రోజుల్లో అర్హులకు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 95 శాతం ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు.

**ఉచిత ప్రయాణంతో బంధాలు బలోపేతం అవుతున్నాయి...** మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో బంధాలు బలోపేతం అవుతున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బాలికలు, యువతలో విద్యాభివృద్ధికి, అద్యాత్మిక క్షేత్రాల సందర్శనతో మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తుందన్నారు. మొత్తంగా మహిళా సాధికారితకు ఈ నిర్ణయం మొదటి అడుగుగా నిలించిందన్నారు. ప్రజాపాలన సదస్సుల్లో ప్రజలకు దరఖాస్తులు సరిపడా అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఒక రోజు ముందుగానే అన్ని కుటుంబాలకు దరఖాస్తులు అందించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ మీర్జా పాసత్ అలీ, వార్డు కౌన్సిలర్ ఆకునూరి విజయ నిర్మల బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, మ్యాన ప్రసాద్, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజ్, గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, సామల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర జీవన విధానం అలవర్చుకోవాలి




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థి దశలోనే సుస్థిర జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నేషనల్ గ్రీన్ క్రాప్స్ రాష్ట్ర ప్రాజెక్ట అధికారి విద్యాసాగర్ సూచించారు. ఎకో క్లబ్ వర్క్ షాప్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేడ్ చేంజ్ హైదరాబాద్, నేషనల్ గ్రీన్ కార్ప్ జగిత్యాల ఆధ్వర్యంలో స్థానిక ఎల్జి గార్డెన్‌లో ఎకో క్లబ్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు భూమి, నీరు, గాలి పొల్యూషన్ లేకుండా కాపాడి భావితరాలకు కాలుష్య రహిత భవిష్యత్తును ఇవ్వడానికి పాఠశాల స్థాయి నుండి వర్క్ షాప్ నిర్వహించినట్లయితే భావి భవిష్యత్తును కాపాడాలి. గ్రీన్ వేస్ట్ ద్వారా సహాజమైన రీతిలో ఎరువులు తయారు చేసుకోవచ్చు అని మేజర్ శివ కిరణ్ స్టేట్ డిసోర్స్ పర్సన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్, స్టేట్ రిసోర్స్ పర్సన్ మేజర్ శివ కిరణ్, వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఇందులో జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్, డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్ పెద్దిరాజు, రాజగోపాల్, ఆనంద్ రావు పాల్గొన్నారు.

## నిర్మాణ సంస్థల ద్వార తిరిగి బ్యారేజీలను పటిష్టపరుస్తాం

- తొలుత కుట్రకోణంగా భావించాం - ఆ మూడు పిల్లర్లను తొలగించి నిర్మించాలి
- ఇరిగేషన్ ఈఎన్‌సి మురళీధర్



**మంథని - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సంస్థల ద్వారనే డ్యామేజ్ అయిన స్థానంలో పూర్తిస్థాయిలో కొత్తవాటిని ఏర్పాటు చేసి ఉపయోగంలోకి తీసుకవస్తామని ఇరిగేషన్ ఇంజనీరింగ్ ఇన్ ఛీప్ మురళీధర్ తెలిపారు. శుక్రవారం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద రాష్ట్ర మంత్రులకు ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపైన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ లెక్కలతో సహా వివరించారు. గత 5సంవత్సరాల్లో కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల ద్వావర 173టిఎంసిల నీటిని ఎత్తిపోయటం జరిగిందన్నారు. ఇంతవరకు రూ.93,800కోట్లు ఖర్చుచేయటం జరిగిందన్నారు. మరో రూ. 15వేల కోట్లు అవసరం ఉంటుందన్నారు. మూడు బ్యారేజీలలో 141టిఎంసి ల నీటిని నిల్వ ఉంచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీ వద్ద పెద్ద శబ్దం వచ్చి బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయని దీనిని తాము కుట్ర కోణంగా భావించి పోలీసులకు పిర్యాదు చేశామని ఆయన తెలిపారు. తరువాత నిర్మాణసంస్థల నిర్వాకంతో నే పిల్లర్లు కుంగిపోయినట్లు డ్యాం సేఫ్టీ అధికారులు తేల్చిచెప్పారన్నారు. ఈ మూడు పిల్లర్లను పూర్తిగా తొలగించి తిరిగి నిర్మాణం చేయాలని అదేవిధంగా స్లాబ్‌రోడ్డును కూడ తొలగించాల్సి ఉంటుందన్నారు. బ్లాస్టింగ్ చేస్తే ఇతర పిల్లర్లపైన ప్రభావం పడుతుందని అందుచేత వాటిని జాగ్రత్త తొలగించాల్సి వస్తుందన్నారు. దీనికి కొంత సమయం పుడుతుందన్నారు. డ్యామేజ్ అయిన వాటిని అదేవిధంగా అన్నారం, సుందిల్ల బ్యారేజీల మరమ్మత్తులను కూడ నిర్మాణ సంస్థలు పూర్తిచేస్తాయని తెలిపారు.

## జనవరి 2లోపు ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జనవరి 2లోపు ఎన్నికల వ్యయ వివరాలను సకాలంలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీష్ యాదవ్, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ శ్రీవాత్సవ్‌లతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులతో ఎన్నికల వ్యయ వివరాల రికన్సిలేషన్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల వ్యయ వివరాలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సకాలంలో సమర్పించాలని అన్నారు. ఎన్నికల అభ్యర్థులకు బ్యాంక్ స్టేట్మెంట్, బిల్లులపై తప్పనిసరిగా పోటీ చేసిన అభ్యర్థి లేదా ఎన్నికల ఏజంట్ సంతకం చేయాల్సి ఉంటుందని, ఎన్నికల ఖర్చుల వివరాలు నమోదు చేసిన ఎబిసి రిజిస్టర్లలో ప్రతి పేజీపై తప్పనిసరిగా సంతకం ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకులు అశోక్ కుమార్, ఎం.శ్రీనివాస్, రవిబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పారదర్శక పనితీరుతో పోలీసులపై పెరిగిన విశ్వాసం





- మాదకద్రవ్యాల బారీన పడకుండా ప్రత్యేక కార్యాచరణ
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ ఏడాది 3,948 కేసుల నమోదు
- జిల్లాలో అమలులో ఉన్న 144 రౌడి షీట్లు
- పిడిఎస్ రైస్ అక్రమ రవాణపై 44 కేసులు.. 82 మంది అరెస్ట్
- తగ్గిన హత్యలు... ఆత్మహత్యలు.. పెరిగిన రోడ్డు ప్రమాదాలు
- గంజాయిపై ఉక్కుపాదం... 70 కిలోలు స్వాదీనం
- జిల్లా వార్షిక పోలీసుల నివేదికలో వెల్లడి

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసుల పారదర్శక పనితీరుతో పోలీసులపై ప్రజలకు విశ్వాసం పెరిగింది. జిల్లాలో గ్రామ స్థాయిలో పోలీస్ అధికారి వ్యవస్థ బలోపేతం చేస్తూ శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. యువత మాధక ద్రవ్యాల బారిన పడకుండ ప్రత్యేక కార్యచరణ రూపొందించి విద్యార్థినీ, విద్యార్థుల బాగస్వామ్యంతో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ విక్రయాలపై ఉక్కుపాదం మోపారు. ఈ ఏడాది మహిళా రక్షణే ద్యేయంగా ముందకు సాగుతూ ఆపరేషన్, జ్వాల, అభయ యాప్, బస్‌లో భరోసా అనే కార్యక్రమాల ద్వారా మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు పూర్తి స్థాయిలో పోలీస్ సేవలను విస్తరించాలనే ఉద్దేశ్యంతో రణాదివస్, మెసేజ్ యువర్ ఎస్పీ, జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. బాధితులు నేరుగా సమస్యల పరిష్కారం కోసం పోలీసుల అధికారులను సంప్రదిస్తున్నారు. గత ఏడాది జిల్లా పరిధిలో 3,347 కేసులు నమోదు కాగా 2023 సంవత్సరంలో 3,948 కేసులు నమోదయ్యాయి. హత్యలు, హత్య యత్నాలు తగ్గు ముఖం పట్టగా అత్యచారాలు కూడ తగ్గాయి. కిడ్నాప్ కేసులు కొంచెం పెరగగా ఆత్మహత్యలు తగ్గాయి. గత ఏడాది 190 మంది అదృశ్యం కాగా ఏ ఏడాది 196 మంది అదృశ్యం అయినట్లు పోలీసు నివేదికలో తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్యను తగ్గించేందుకు యువకుల బాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలను ఏర్పాటు చేసి 1500 మందికి శిక్షణ ఇచ్చారు. ఈ ఏడాదిలో 69 ఎస్సీ, ఎస్టీల కేసులు నమోదు కాగా పోక్సో కేసులు 44 నమోదయ్యాయి. ప్రాపర్టీ రికవరీల్లో గత ఏడాది కంటే మెరుగ్గా మొత్తం 327 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా ఇందులో 158 కేసులు చేధించి 59 లక్షల 70 వేల 820 రూపాయల విలువ గల ఆస్తి రికవరీ చేయడం జరిగింది. జిల్లాలో సైబర్ నేరాలు పెరిగాయి. ఈ ఏడాది 80 కేసులు నమోదు కాగా 14 కేసులను చేదించారు. 49 కేసులలో వివిద నేరాలలో నిందితులకు కోర్టులు జీవిత ఖైదీ శిక్షలు విదించాయి. లోక్ అదాలత్‌లో ఎఫ్ఐఆర్ కేసులు 1727, పెట్టీ కేసులు 287, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్ కేసులు 722, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2339 కేసులు పరిష్కరించారు. జిల్లాలో తరచూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై మొత్తం 144 రౌడీ షీట్లు అమలులో ఉన్నాయి. ఏ ఏడాదిలో రెండు పిడీ యాక్టులు నమోదు చేశారు. డయల్ 100కు ఈ ఏడాది మొత్తం 17,619 కాల్స్ వచ్చాయి. సమాచారం అందుకున్న ఐదు నిమిషాల్లో బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది స్థలానికి చేరుకుని సమస్యలు పరిష్కరించారు. అధిక వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడుతున్న వారిపై 4 కేసులు నమోదు కగా గల్ఫ్‌కు పంపిస్తామని మోసం చేసిన 43 మందిపై కేసులు నమోదు చేసి 23 మందిని అరెస్ట్ చేశారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించి 43 మందిపై కేసులు నమోదు చేసి 23 మందిని అరెస్ట్ చేయగా సుమారు 5 కోట్ల విలువ గల రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఏ ఏడాదిలో గంజాయి అమ్మకాలపై గట్టి నిఘా పెట్టడంతో మొత్తం 59 కేసులలో 127 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి 70. 793 కిలోల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. అన్ని రకాల ప్రజల సహకారంతో జిల్లాలో 2,850 సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా ఏ ఏడాది 484 కెమెరాలు బిగించారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీంలు విద్యా సంస్థలు, బస్టాండ్‌లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో నిరంతంర పోకిరీలపై నిఘా ఉంచుతూ చట్టాలపై అవగాహన కల్పించారు. బస్సుల్లో భరోసా, మహిళలు, ప్రయాణీకులు, విద్యార్థినీల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని అన్ని ఆర్టిసీ, పాఠశాలలు, కళాశాలల్లో, బస్సుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వారి భద్రతపై భరోసా ఇచ్చారు. జిల్లాలో మహిళల భద్రత, ప్రయాణీకుల సమస్యలను పరిష్కరించాడానికి అభయ మై టాక్సీ సేఫ్ అనే యాప్ అందుబాటులోకి తెచ్చి 4 వేల ప్యాసింజర్ వాహనాలలో ఈ యాప్‌ను అనుసందానం చేశారు. రణాదివాస్, గ్రీవెన్స్ డే, మెసెజ్ యువర్ ఎస్పీ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందిచడానికి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో నిరంతరం విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బందికి ఆరోగ్యం పట్ల అశ్రద్ద వహించకూడదని హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. సుమారు వెయ్యి మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. రక్తదాన శిభిరంలో 650 మంది పోలీసులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. జిల్లాలో వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంబవించినపుడు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాడానికి జిల్లాలో 12 మంది పోలీస్ సిబ్బందితో కూడిన డిఆర్ఎఫ్ బృందం ఏర్పాటు చేశారు. 2023లో సాదారణ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండ అందరి సహకారంతో నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సుమారు 2 వేల మంది పోలీస్ అదికారులు, సిబ్బందితో పకడ్బందీగా విజయవంతంగా ఎన్నికలు పూర్తి చేశారు.

# అల్ఫోర్స్ విద్యార్థికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ రేకుర్తిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ట్‌లో 9వ తరగతి చదువుతున్న విక్రాంత్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో అండర్ 17 విభాగంలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించడం పట్ల శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి అందులో పాల్గొనేలా ఉత్సాహాన్ని నింపాలని, వసతులు కల్పించాలని, తద్వారా వారు అద్భుత విజయాలను నమోదు చేయడమే కాకుండా పోటీతత్వాన్ని అలవర్చుకుంటారని అన్నారు. ఈనెల 5వ తేదీన జోగులాంబ గద్వాల్ జిల్లాలో నిర్వహించబడిన ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ టీంకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చూపాడని హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నాడని విశేష ప్రతిభను కనబర్చడమే కాకుండా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కైవసం చేసుకున్నాడని హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేసి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా గొర్రెల పెంపకందార్ల సహకార యూనియన్ పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలి



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా యూనియన్ ఏర్పాటు చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి.నరేందర్‌ను శుక్రవారం గ్రామాల ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సొసైటీ అధ్యక్షుడు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం(జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్(నేదునూర్ సహకార సంఘం అధ్యక్షుడు) మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు నవంబర్ నుండి ఎన్నికలు నిర్వహిస్తున్నారని, ఇప్పటికి 88 సంఘాలకు ఎన్నికలు పూర్తి అయ్యాయని, ఎన్నికల ప్రక్రియలో మరో 26 సంగాలు ఉన్నాయని, అన్నింటిని కలిపి జిల్లా సహకార యూనియన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో తెలపడం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరం నుండి జిల్లా సహకార యూనియన్ పాలకవర్గం ఎన్నికలు జరగలేదని, అప్పటి నుండి ప్రత్యేక అధికారి పాలనలో కొనసాగుతోందని, గ్రామాల్లో సొసైటీ అధ్యక్షులు సాధన బాధకాలు పట్టింపు కరువైందని, మెజార్టీ సంఘాలకు ఎన్నికలు పూర్తి అయినాయి కాబట్టి వెంటనే జిల్లా యూనియన్ పాలకవర్గం ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గానికి యూనియన్ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల అధ్యక్షులు దాడి ఆంజనేయులు, చిగుళ్ల కొమురయ్య, పుట్ట కొమురయ్య, పంబాల లక్ష్మణ్, బనుక తిరుపతి, చిమ్మల్ల మహేష్, చెన్నవేణి అనిల్, పాశం వేణు, బొమ్మెన పరుషరాములు, జినుక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ టైటాన్ గ్రాండ్ ఫినాలే విజేతగా పారమిత విద్యార్థిని

**- రూ.2 లక్షల నగదు పురస్కారం**




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజన పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు ఓఎల్ఎల్స్ సీఎన్‌బీసీ టీవీ 18 ఆధ్వర్యంలో ఇటీవల ముంబైలోని సీఎన్‌బీసీ టీవీ-18 స్టూడియో ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్కిల్ టైటాన్ ఫినాలేలో పాల్గొని మూడవస్థానంలో నిలిచి అపూర్వ శర్మ(కన్సల్టెంట్, ప్రధాని ఆర్థిక శాస్త్ర సలహా మండలి), ఓఎల్ఎల్ సహ వ్యవస్థాపకుడు శ్రేయాన్ దాగాల చేతులమీదుగా రూ. 2లక్షల నగదు బహుమతి గెలుచుకుందని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. మొదట స్కిల్ టైటాన్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 5 లక్షల మంది విద్యార్థులు పాల్గొనగా జోనల్ స్థాయికి ఒక లక్ష మంది ఎంపిక చేయబడ్డారు. లక్షమంది విద్యార్థులు నుండి గ్రాండ్ ఫినాలేకు మొత్తం దేశ వ్యాప్తంగా కేవలం 8 మంది ఎంపికయ్యారు. గ్రాండ్ ఫినాలేకి ఎంపికైన 8 మంది విద్యార్థులలో శుభ శ్రీ రెండవ రన్నరప్‌గా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు సీఎన్‌బీసీ టీవీ 18 స్కిల్ ట్యాంక్ గ్రాండ్ ఫినాలేలో మూడవస్థానం పొందిన శుభ శ్రీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు తదితరులు పాల్గొన్నారు.

### వార్తకు స్పందించిన మిడ్‌మానేర్ కాలువ అధికారులు

## మిడ్ మానేర్ కాలువ నీటి విడుదలపై హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** మిడ్ మానేర్ కాలువ సాగునీటి విడుదలపై రైతుల ఎదిరి చూపు అనే శీర్షికన వార్త దిన పత్రికలో గురువారం రోజున వచ్చిన కథనానికి స్పందించిన మిడ్ మానేర్ కాలువకు సంబంధించిన అధికారులు శుక్రవారం రోజున నీటిని విడుదల చేశారు. దీంతో చిగురుమామిడి మండలంలో మిడ్ మానేర్ కాలువ ద్వారా సాగునీటి లబ్ధి పొందుతున్న ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాము గత కొన్ని రోజులుగా నీటి విడుదల విషయంలో దిగులుతో ఎదిరి చూస్తున్నామని, నేటితో దిగులు కాస్త తొలగిపోయిందని, సాగునీటితో పంట దిగుబడి పెరుగుతుందని రైతులు అంటున్నారు. పాత ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో మిడ్ మానేర్ సాగునీటి సరఫరాకు ఇక కష్టాలు ఉంటాయని ఎంతో మంది ఎన్నో విధాలుగా అనడంతో ఆందోళన చెందాల్సి వచ్చిందని కానీ ఇప్పుడు ఆ ఇబ్బంది తప్పిందని అంటున్నారు. రైతుల బాధను అర్థం చేసుకొని నీటిని విడుదల చేసిన అధికారులను రైతులు అభినందిస్తున్నారు. నిన్నటి వరకు చుక్క నీరు లేక వెక్కిరించిన మిడ్ మానేర్ కాలువ నేడు నీటితో కళ కళలాడుతూ ఉన్న దృశ్యం ప్రతి ఒక్కరిని ఆనందింప చేస్తుంది.



### ఐఐటీలో జాతీయ స్థాయిలో

## అచీవర్స్ విద్యార్థుల విజయ దుందుభి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ పాఠశాలలో 2023-2024 వార్షిక సంవత్సరంకు నేషనల్ లెవల్ లీడ్ ఐఐటీ, జేఈఈ మిడిల్ ఆఫ్ ది ఇయర్( నేషనల్ లెవల్ మిడ్ ఆఫ్ ఇయర్ ఐఐటీ జేఈఈ ఫౌండేషన్ ప్రథమ స్థానం)లో అచీవర్స్ ఆవరశాల డైరెక్టర్‌కు లీడ్ ప్రతినిధి వినోద్ పవార్ జ్ఞాపికను బహుకరించారు. దీనిలో విద్యార్థులు కే.అవినాష్ 6వ తరగతి, ఎం.నిశిత 7వ తరగతి, జే.వికాస్ 8వ తరగతి, కే.శ్రీ సహన రెడ్డి 9వ తరగతి విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇంకా ఇలాంటి విజయాలను సాధించాలని విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, లీడ్ ప్రతినిధి వినోద్ పవార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



# కరీంనగర్ వార్త

## సీపీఎం జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గత కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకొనుటకు ఈనెల 30న ముకుంద లాల్ మిశ్రాభవన్‌లో నిర్వహించే సీపీఎం పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, ప్రజలపై వాటి ప్రభావాలు, ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకునుటకు ఈ ప్లీనరీ సమావేశం తోడ్పడుతుందన్నారు. ఈ ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపైన, మహిళలపై దాడులు జరగని రోజు లేదని విమర్శించారు. ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తూ, ప్రజల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని, నియంతృత్వ చట్టాలను తీసుకొస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులు అన్ని అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ కుబేర్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్**



**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన ప్రజాపాలనలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గంగిపల్లి, కొండపల్కల గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ పరిశీలించారు. గంగిపల్లి గ్రామానికి విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ కు గ్రామసర్పంచ్ శాలినిసాగర్, ఉపసర్పంచ్ తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీలు రంగు భాస్కరచారి, చలిగంటి సంపత్ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలుచేసిన పథకాలను అర్హులైన లబ్ధిదారులందరిని విచారణ చేపట్టి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, సూపరిండెంట్ ప్రసాద్, అడిషనల్ డీఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ కిరణ్, సత్యనారాయణ, సెక్రటరీ జయరాజ్, వార్డు మెంబర్లు ముల్కల ఎల్లయ్య, కనకం రాజయ్య, కరుణాకర్, మధు, శ్రీనివాస్, రావుల రవి, బండ రాజు, బొద్దు మల్లేష్, చిన్న రవి, రామకృష్ణ, లక్ష్మణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి అన్నారు. జమ్మికుంట డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి హజరై అధికారులతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే ఉన్నదని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. దళారుల ప్రమేయానికి ఎలాంటి అస్కారం ఉండదని, కొంతమంది దీనిపైన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఏం చేయలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్, సలీం, చిన్నింటి నాగేంద్ర, మైస మహేందర్, పర్వేజ్, సజ్జు, కాగితం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానను సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

పల్లె దవాఖానలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రజలకు మెరుగైనా వైద్య సేలందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అందులో భాగంగా త్వరగతిన పల్లె దవాఖానలను ప్రజలకు అందు బాటులోకి తీసుకవచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్కరికి దరి చేరేలా పాలన సాగిస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామాల్లో చేపట్టిందనీ, వాటిని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. గత ప్రభుత్వాల మాదిరగా కాకుండా ప్రజలకు జవాబుదారిగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్య క్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,



సర్పంచ్ కొక్కుల భారత, ఉపసర్పంచ్ రాంరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంట శివాలయంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో గల శివాలయం (బొమ్మలగుడి)లో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. దాతల సహాయ సహకారాలతో అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయని సేవా సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రామడుగు రవీంద్రరావు దంపతులు ఘంటసాల గదిని నిర్మించి ఆలయానికి ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య వ్యాపారవేత్త చందా పారిజాతం విశ్వనాథం కుటుంబ సభ్యులు అన్న ప్రసాన వితరణ షెడ్డు నిర్మాణానికి ముం దుకు వచ్చి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుం డగా దానికి సంబంధించిన పనులకు శుక్రవారం ఆలయ అర్చకులు మండల ేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ సభ్యులు కొండూరి దుర్గాప్రసాద్, సతీష్ కుమార్, షెడ్ నిర్మాణ దాతలు చందా పారిజాతం



విశ్వనాథం దంపతులు, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన వొల్లాల శ్రీనివాస్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట హమాలీ వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు వొల్లాల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరారు. హైదరాబాద్ లో రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్ సమక్షంలో జమ్మికుంట హమాలీ వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు వొల్లాల శ్రీనివాస్ భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మారపల్లి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గంలో రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి. సలీం పాషా, బండి కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవాలో ముందుంటా

**-బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ**

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సేవలో ముందుంటానని వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఎంపీటీసీ కాశవేణిమమతా,మహేష్ గృహాప్రవేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడంతో పాటు, వారికి మరింతా సేవలందించేందుకు నియోజకవర్గంలో అందుబాటులో ఉంటామన్నారు. ఆయన వెంట జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాలదేవయ్య, ఎంపీటీసీ చారీ,నాయకులు రాఘవరెడ్డి, వంగపల్లి శ్రీనివాస్, రవీందర్, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్, సుమన్,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## మల్యాలలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**మల్యాల, ప్రభాత వార్త:**




మల్యాల మండలంలోని 19 గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం ద్వారా 2022 - 23 సంవత్సరంలో చేపట్టిన రూ. 3 కోట్ల 38 లక్షల 49 వేల 47 పనులకు సంబంధించి సామాజిక తనిఖీని శుక్రవారం మండల పరిషత్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా నిర్వహించిన రికార్డులు, రిజిస్టర్లకు మధ్య రూ. 47 వేల 600 వ్యత్యాసాన్ని అధికారులు నిర్ధారించారు. వ్యత్యాసం పై సంబంధిత పనులకు నోటిసులను అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో నరేష్, సీనియర్ క్యూసి రాజేంద్ర ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య, అమ్మోస్‌మెన్ కృష్ణారెడ్డి, ఎస్ఆర్‌పి తిరుపతి, ఎంపిడివో వెంకటేశం, ఏపివో శ్రీనివాస్, ఈసి మనోజ్ తో పాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో ప్రజాపాలన విశేష స్పందన

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని నర్సింగాపూర్, బేతిగల్, బొంతుపల్లి గ్రామాల్లో



శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలనకు విశేష స్పందన లభించిందని మండల తహాశీల్దార్ తిరుమల రావు, మండల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస్ లు తెలిపారు. నర్సింగాపూర్ గ్రామంలో సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి అధ్యక్షతన మండల తహాశీల్దార్ తిరుమల రావు ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపాలనకు అభయహస్తంకు 861 దరఖాస్తులు, రేషన్ కార్డులకు 144 స్వీకరించినట్లు తెలిపారు. అదే విధంగా మండలంలోని బేతిగల్, బొంతుపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు చదువు లక్ష్మి మహేందర్ రెడ్డి, మొరే సారయ్యల అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలనకు బేతిగల్ లో 878, బొంతుపల్లిలో 382 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపిఓ ప్రభాకర్, అసిస్టెంట్ ఇంజనీర్ రాంబాబు, వ్యవసాయ అధికారి గణేష్, ఎంపిటిసిలు చదువు స్వరూప నర్సింహా రెడ్డి, జడల పద్మలత రమేష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలికి పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం అడవీ శ్రీరాం పూర్ గ్రామా నికి చెందిన దామ స్వామి కూతురు అలేఖ్య అనా రోగ్యం తో కరీంనగర్ ఆసు పత్రిలో చికిత్స పొందుతుండగా ముత్తారంమండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ శుక్రవారం పరామర్శించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించి, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని బాలాజీ కోరినట్లు తెలిపారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలిస్తాం

**- ఆరు ఏరియాల్లో గెలిపించినందుకు కార్మిక లోకానికి కృతజ్ఞతలు**
**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో రాజకీయ జోక్యాని నిర్మూలిస్తామని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆరు ఏరియాలోల ఓటు వేసి గెలిపించిన కార్మిక లోకానికి కృతజ్ఞతలు తెలిపారు. వెయ్యి ఓట్లతో ప్రాతినిధ్య సంఘంగా ఓడిపోవడానికి గల కారణాలు సమీక్ష చేసుకొని రాబోయే రోజుల్లో సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన ధ్యేయంగా మొక్కవోని దీక్షతో పని చేస్తామని, కంపెనీలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించి, సింగరేణికి రావాల్సిన ప్రభుత్వ బకా యిలు ఇప్పించి, ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వంతో పోరాడి అమలుకు కృషి చేస్తామని, పదేళ్ల అధికారం లేకున్నా వెన్నంటి నిలిచి ఐఎన్‌టియుసి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు సానుభూతి పరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు, కార్మికులకు ఐఎన్‌టియుసి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి, ధర్మపురి,సదానందం, వికాస్ కుమార్ యాదవ్, కోట రవీందర్ రెడ్డి, దేవుపల్లి రాజేందర్, కృష్ణ, మల్లికార్జున్, సాగర్, పోలు మహేష్‌బాబు, బేబీ శ్రీను, రామారావు, దేవేంద్ర చారి, జన్ను మహేష్, గాది సంపత్, కాసు శ్రీకాంత్, సోమేష్, రమేష్, రాజయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# ఆబా కార్డు ప్రతీ ఒక్కరూ కలిగి ఉండాలి

**- నీరుకుళ్లలో వైద్య కేంద్ర బృందం పర్యటన**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ఆబా కార్డు ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని మన సంకల్పం వికాసిత్ భారత్ ఆధ్వర్యంలో నీరుకుళ్లకు వచ్చిన వైద్య కేంద్ర బృందం అన్నారు. శుక్రవారం మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో వైద్య కేంద్ర బృందం పర్యటించి గ్రామాల్లోని పలు కాలనీలను పరిశీలించారు. అనంతరం కేంద్ర టీం డిప్యూటీ కమిషనర్ డాక్టర్ సుశీల్ విమల్, ఫ్యామిలీ వెల్ఫేర్ టీం డిప్యూటీ కమిషనర్ సుశీల్ విమల్, టివిఎస్ రంజిత్ బాబులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందటం ఎంతో శుభ పరిణామమని కొనియాడారు. మాత శిశు ఆరోగ్య రక్షణ ప్రాధాన్యత, ప్రతి వ్యక్తికి మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, టిబి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, నయం చేయ డంతోపాటు పౌష్టికా హారానికి నెలకు రూ.500 ప్రోత్సాహాన్ని అంది స్తుందని, సద్వినియోగం చేసుకుం టున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు అంటు వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎన్‌సిడిలో బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాధులను గుర్తించడానికి ఎలా పరిగణిస్తారని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆబా కార్డు ప్రతి ఒక్కరికి ఉండటం వల్ల రూ.5లక్షల వైద్య ఆరోగ్య సేవలు ఆ కార్డుపై కేంద్ర ప్రభుత్వం అందించే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యని, ఎన్‌సిడిపిఓలు డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఎన్ఎన్‌సిడిపిఓ మధూకర్ రెడ్డి, గర్రెపల్లి పిహెచ్‌సి డాక్టర్ అనుదీప్, పిడిఎన్ఓ డాక్టర్ ఫర్హా మక్నున్, సర్పంచ్, కార్యదర్శి, టిబి సూపర్ వైజర్, పిహెచ్ఎన్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులకు ప్రతి పథకం చేరుతుంది

**- 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులకు ప్రతి పథకం చేరుతుందని 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, తహశీల్దార్ కుమారస్వా మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్జిదారులకు దరఖాస్తు ఫారంలను అందజేశారు. అనంతరం కార్పొరేటర్ తేజశ్వి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడినదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అభయ హస్తం హామీ ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత అర్హులందరికీ పెన్షన్లు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇంటి నిర్మాణానికి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం ఉచితం, రైతు బంధు, బీమా పెంపు లాంటి సంక్షేమ పథకాల కోసం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించు కోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ తేజశ్వి ప్రకాష్ ప్రజలకు స్వయంగా దరఖాస్తులు నింపి సహకరించారు. కాగా ఎసిపి తుల శ్రీనివాస రావు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ మున్సిపల్ సిబ్బందితోపాటు అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, డివిజన్ కాంగ్రెస్ నాయకులున్నారు.

# అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**- హామీలను నెరవేర్చేదాకా వదిలేది లేదు**

**- మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎంపీ వినోద్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత తెలంగాణ ప్రభుత్వంపై, కెసిఆర్‌పై అబద్ధాలు ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అమలుకు వీలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అవి నెరవేర్చేదాకా వదిలేది లేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని తిలక్ నగర్ విశ్వం కమ్యూనిటీ హాల్‌లో తాజా మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అధ్యక్షతన రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. సింగరేణి కార్మిక వర్గానికి కెసిఆర్ అనేక సౌకర్యాలు కల్పించారని అన్నారు. సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతమంతా వివక్షకు గురైందని, తెలంగాణ ఏర్పడిన తర్వాతే 9 ఏళ్ల కెసిఆర్ పాలనలో రైతులకు సాగునీరు, ఉచిత కరెంట్, ప్రజలకు తాగునీరు అందించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కెసిఆర్‌పై దుర్మార్గపు ప్రచారాలు చేశారని, ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని అన్నారు. కార్యకర్తలుఎవ్వరూ అధైర్యపడవద్దని, అందరికీ అండగా ఉంటామని అన్నారు.



# పెద్దపల్లి వార్త



## ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీ 15వ డివిజన్ సిఇఆర్ క్లబ్‌లో డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, తహశీల్దార్ కుమారస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వం విడుదల చేసిన ఆరు గ్యారెంటీ స్కీములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజా పాలన సభల నిర్వహణ సమయంలో కుటుంబం నుంచి ఒక్కరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని, దరఖాస్తు దారుడు ముందుగానే తమ దరఖాస్తు నింపి గ్రామ సభ వద్దకు రావాలని, అన్ని పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్‌గా ఒక దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జమీల్, మెప్మా సిఈవో కందుల స్వప్న, ఆర్‌పి ఉష రాణి, శైలజ, అభిలాష్, హరిహర నాయక్, వీరారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

**- ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామని ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ తెలిపారు. శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంఓల ఆయన మాట్లాడుతూ ఎఐటియుసితోనే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి గుర్తింపు సంఘంగా ఎఐటియుసిని గెలిపించినందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికుల చిరకాల కోర్కెలు అయిన ఆదాయ పన్ను రద్దు, సొంతింటి కల, కొత్త బొగ్గు బావుల తవ్వకాలు, క్యాడర్ స్కీం వంటి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా యాజమాన్యంతో చర్చించి త్వరలోనే కార్మికుల హక్కులను సాధిస్తామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు బి.అన్నారావు, ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, మామిడి మహేందర్, నారగోని వెంకటేశ్వర్లు, రామ్ సాగర్, బుర్ర తిరుపతి, మహమ్మద్ అలీ పాండు, రామ్‌సాగర్, బుర్ర తిరుపతి, మహమ్మద్ అలీ పాండు, రామ్ సాగర్ పాండు, నాగరాజు, రాజిరెడ్డి, కొండ్ర సత్యనారాయణ గౌడ్ తదితరులున్నారు.

# ప్రజా పాలనకు ప్రజల నుండి అనూహ్య స్పందన

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రకటించి వాటిని అమలు చేసే విధానంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. చొప్పదండి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజా పాలన కార్య క్రమంలో లబ్ధిదారులు చురుకుగా పాల్గొని దరఖాస్తులను సమర్పిం చుకుంటున్నారు. మండల పరిధి లోని చిట్యాలపల్లి, దేశాయిపేట, గుమ్లాపూర్ గ్రామాలలో ఎంపిపి చిలుక రవీందర్ పర్యటించి ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చొప్పదండి పట్టణంలోని పలు ప్రజా పాలన కేంద్రాలను మున్సిపల్ కమీషనర్ పి శాంతి కుమార్ పరిశీలించారు. వచ్చే లబ్ధిదారులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైనవారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మండల తహసీల్దార్ జక్కని నరేందర్, ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ రాజ గోపాల్‌రెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌లో ప్రతి శుక్రవారం ఫిజియోథెరపి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌లో ప్రతి శుక్రవారం ఫిజియోథెరపి సేవలు అందుబాటులో ఉంటాయని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఫిజియోథెరపిస్టు విజయలక్ష్మి పిల్లలను క్షుణ్ణంగా పరిశీలించి ఫిజియోథెరపి చేశారు. ప్రతి శుక్రవారం అంగవైకల్యం కలిగిన వారికి భవిత సెంటర్‌లో ఫిజియోథెరపి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. భవిత సెంటర్‌లో ప్రత్యేక శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్ కట్టెకొల పద్మలు పిల్లలకు పలు అంశాలపై మానసిక సామర్ధ్యాలను పెంపు చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. అంగవైకల్యం కలిగిన పిల్లల తల్లిదండ్రులు వారి పేరును నమోదు చేసుకుని ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని పిల్లలకు ఉన్న మానసిక రుగ్మతలను అంగవైకల్య రుగ్మతలను దూరం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమవంతు సహకారాన్ని అందించాలని అన్నారు. ఈ సెంటర్‌లో సేవలు



అందిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అభినందించారు.

# ప్రజల వద్దకు ప్రజా పాలన

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం మూలసాల, పెద్దపల్లి పట్టణంలోని 10, 11వ వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభల్లో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబ వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వంఅమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మధుసూదన్ శర్మ, ఎంపిఇఓ రాజు, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, ఎంపిఓ సుదర్శన్, ఎలక్ట్రిసిటీ ఏఈ కోటేశ్వర్ రావు, సర్పంచ్ ఎలగందుల శంకరయ్య, ఎపిఎం దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, నూగిళ్లమల్లయ్య, భూతగడ్డ సంపత్, ఉప్పు రాజు, పూదరి మహేందర్, అమిరిశెట్టి సతీష్, తూముల సుభాష్, సుదమల్ల అమ్రేష్, పాగాల శ్రీకాంత్, ఎరుకల రమేష్, ఎండి.సర్వర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, వేముల రాజు, బొడ్డుపల్లి తిరుపతి, ఎండిన.నదీం, అన్వర్, బబ్లూ, కటికినపల్లి రవి, సతీష్, అమిరిశెట్టి తిరుపతి తదితరులున్నారు.

## అభయహస్తం గ్యారెంటీ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

అభయ హస్తం గ్యారెంటీ పథకాలలో అర్హులు లబ్ధి పొందడానికై రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు సభల్లో శుక్రవారం సాయంత్రం వరకు ప్రజల నుంచి వదకొండువేలకు పైగా దరఖాస్తులు స్వీకరించారు. గురువారం ఒక్క రోజే 6990 దరఖాస్తులు రాగా, రెండవ రోజు



శుక్రవారం సాయంత్రం 5గంటల వరకు నాలుగు వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం ఉదయం 9, 10, 11, 12, మధ్యాహ్నం 13, 14, 15, 16 డివిజన్‌లలో వార్డు సభలు నిర్వహించారు. వార్డు సభలలో రామగుండం నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్‌తోపాటు స్థానిక కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. కాగా శనివారం ఉదయం 17, 18, 19, 20, మధ్యాహ్నం 21, 22, 23, 24 డివిజన్‌లలో ఈ వార్డు సభలు నిర్వహించనున్నారు.

## రెండవ రోజు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ

జూలపల్లి,ప్రభాతవార్త :

ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం రోజున జూలపల్లి మండలంలో చీమలపేట,కాచాపూర్ గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. రెండు గ్రామాల్లో కలిపి 1201 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి,జిల్లా విద్యాధికారిని మాధవి,తహసీల్దార్ బషీరుద్దీన్,ఎంపివో కిరణ్,కరెంటు ఏఈ అవోక్,పంచాయతీరాజ్ శాఖ అధికారిని సువిశాల,ఆర్ఐలు సంపత్,సదయ్య, గ్రామ సర్పంచుల అధ్యక్ష తన,అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,గ్రామసిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## అంబేద్కర్ యునివర్శిటి స్నాతకోత్సవంలో గంగాధర విద్యార్థికి బంగారు పతకాలు

గంగాధర,ప్రభాతవార్త.



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యునివర్శిటి హైదరాబాద్‌లో జరిగిన యునివర్శిటి స్నాతకోత్సవంలో గంగాధర గ్రామానికి చెందిన విద్యార్థిని చొప్పదండి స్రవంతికి బి.ఎ.హిందీ, తెలుగు విభాగాలలోఉపకులపతి సీతారామారావ్ కుసుంబ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నట్లు తెలిపారు. యునివర్శిటి స్నాతకోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అందించే పతకాలలో హిందీ,తెలుగు విభాగాలలో పతకం సాధించడంపై గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రెండు విభాలలో రెండు బంగారు పతకాలు సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గట్టుభూత్కర్‌లో ప్రజాపాలన గ్రామసభ ప్రశాంతం

గంగాధర,ప్రభాతవార్త.



తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రూపొందించిన ప్రజాపాలన గ్రామసభ మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో శుక్రవారం ప్రశాంతంగా జరిగింది.మొదటిరోజు దాదాపు 820 దరఖాస్తులు వచ్చినట్లు అధికార వర్గాల తెలిపాయి.ప్రారంభం అయిన మొదట రోజు భారీగా దరాఖాస్తులు రావడం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చొరవ తీసుకొని దరఖాస్తులు స్వీకరించినట్లు సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాసారపు శైలజాశ్రీకాంత్,ఎంపిడివో రాజీవ్ మల్హోత్రా,డిప్యూటి తహసీల్దార్ వినయ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 22న సెంటినరీ కాలనీలో జరిగిన నెట్ బాల్ బాలుర విభాగంలో అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన చంద్ర మహీధర్, అర్హాన్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు. వీరు ఈ నెల 30 నుంచి జనవరి ఒకటి వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయాద్ అహ్మద్, ప్రధానో పాధ్యా యులు హకీం ఖాన్ విద్యార్థులను అభినందించారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

...విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్

ఫోటో:3



*చండూరు,29డిసెంబర్,ప్రభాతవార్త:* చట్టసభల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా వికలాంగుల ఓట్లతో గద్దెనెక్కి చలామణి అవుతున్న రాజకీయపార్టీల భరతం పడతామని ,అది చండూరునుంచేనని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. శుక్రవారం చండూరు మండలం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 76ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న వికలాంగుల సమాజానికి పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకురావాలని ,రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటి చట్టం సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చేయూత పెన్షన్ పొందుతున్న ఇల్లులేని నిరుపేద వికలాంగులందరికీ వివాహంతో సంబందం లేకుండా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. అదేవిదంగా ఇద్దరు వికలాంగులు వివాహం చేసుకుంటే 15లక్షల ప్రోత్సాహక బహుమతిని ఇవ్వాలని అన్నారు. వికలాంగులకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని, ఉచిత గ్యాస్, ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. వికలాంగుల సమస్యలు పరిష్కరించి, వారి అభ్యున్నతికి దోహదపడాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు, నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడిపల్లి సుమతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా అధ్యక్షుడు మత్స్యగిరి, సంఘం నూతన జిల్లా వర్కింగ్ కమిటి అధ్యక్షులు బొమ్మకంటి సైదులు ముదిరాజ్, సంఘం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న, మునుగోడు మండలాధ్యక్షుడు తలారి సహదేవుడు, మండల ఉపాధ్యక్షుడు వంటెపాక ముత్తయ్య, పరమేష్, సంఘం నాయకులు శ్రీకాంత్, ఈద పరమేష్, నకరికంటి వెంకన్న, బోర్ల రవీందర్, కడగాని మంగమ్మ, జాల భాగ్యమ్మ, గుండెబోయిన అలివేలు, కారింగు రేణుక, బొల్లం శేఖర్, దోమటి సత్యనారాయణ, బండారి అంజయ్య, వంటెపాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన ప్రజాపరిపాలన కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 29:* హాలియా మున్సిపాలిటీలోని 3,4,5,10,11,12 వార్డులలో స్థానిక వార్డు కౌన్సిలర్లు ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని రెండవ రోజు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా అభయ హాస్తం గ్యారెంటీల ధరఖాస్తు స్వీకరణ రెండవ రోజు హాలియా మున్సిపాలిటీ లో 1256 ధరఖాస్తులను స్వీకరించినట్లు హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి తెలిపారు. అదే విధంగా అనుముల మండలంలోని నాయుడుపాలెంలో 185, పంగవానికుంటతండాలో 72, పంగవానికుంటలో 208, హజారీగూడెంలో 107, కొత్తపల్లిలో 150 ధరఖాస్తులను స్వీకరించినట్లు అనుముల మండల తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో లక్ష్మిలు తెలిపారు. కార్యక్రమంలో మున్సి పాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, పొదిల కృష్ణ, వార్డు కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి,



నల్లగొండ సుధాకర్ చింతల దీప్తి, అన్నెపాక శ్రీనివాస్, మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రశీద్, మున్సిపాలిటీ అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 7న అల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 29:*



జనవరి 7వ తేదీన అల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశ్నా నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధనావత్ భాస్కర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం హాలియాలోని అర్అండ్‌బి అతిధి గృహంలోనియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షనాయక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యవర్గంలతో సమావేశ్మా న్ని నిర్వహిస్తున్నట్లు, ఈసమావేశంలో బంజారులు ఎదుర్కొంటున్న సమస్యలపై, హాలియాలో బంజారా భవన నిర్మాణంపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి బంజారా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమావత్ రవినాయక్, కోశాధికారి బాణావత్ సక్రునాయక్, దీపావత్ ప్రసాద్, సపావట్ పాండునాయక్, మోతీలాల్, సీతారాంనాయక్, బూరానాయక్, మీరావత్ మునినాయక్, పద్మ, మంగ్తా, సీమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులందరికీ గ్యారంటీ పథకాలను అందిస్తాం : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త* తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మునుగోడు అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం కోసం నిరంతరం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీలోని 4,5,6,15 వార్డుల్లో నిర్వహించిన సభల్లో ఆర్డిఓ జగన్నాధరావు, ఎపిసి మొగిలయ్యలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను అమలు చేయడం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుమన్నామన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సిఐ దేవేందర్, ఆయా వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఉడతలపల్లి గ్రామానికి చేరుకున్న ఆయోధ్య అక్షింతలు

*చండూరు,29డిసెంబర్,ప్రభాతవార్త:*



అయోధ్యలో వచ్చేనెల 22న జరిగే ప్రారంభోత్సవం, విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి పూజించిన అక్షింతలు శుక్రవారం ఉడుతలపల్లి గ్రామ సర్పంచ్ కొరిమి అలివేలు ఓంకారం అక్షింతలను చండూరు సీతారామ ఆలయంనుండి తలపై పెట్టుకుని ఊరేగింపుగా ఉడతలపల్లి గ్రామానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బండమీది రామకృష్ణ, మెరుగు చిరంజీవి, పులకరం శేషగిరి, కావలి నరసింహ, సింగిరికొండ లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ధరఖాస్తుల పంపిణి

*చండూరు,29డిసెంబర్,ప్రభాతవార్త:*




ప్రజా పాలన అభయహస్తం ధరఖాస్తుల పంపిణిలో భాగంగా రెండవరోజు శుక్రవారం చండూరు మున్సిపాలిటీలో గల 2వ వార్డు కౌన్సిలర్ మంచుకొండ కీర్తిసంజయ్ ధరఖాస్తు పత్రాలను పంపిణి చేశారు. అదేవిదంగా పూర్తి చేసిన ధరఖాస్తు ఫారాలను అధికారులు ప్రజలనుండి సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ లింగయ్య, గండూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాగ్యానాయక్ 22వ వర్ధంతి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 29:*



దేవరకొండ మాజీ శాసన సభ్యులు, గిరిజన ముద్దుబిడ్డ స్వర్గీయ ధీరావత్ రాగ్యానాయక్ 22వ వర్ధంతిని శుక్రవారం హాలియా ప్రధాన సెంటర్‌లో ఏఐబీఎస్ఎస్, అఖిల పక్షం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యమ్రంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంగోతు భగవాన్‌నాయక్, ఏఐబీఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బిక్షనాయక్, జిల్లా ఉపాధ్యాక్షులు రవినాయక్, డాక్టర్ రవికుమార్, జటావత్ రవినాయక్, రమావత్ రవినాయక్, బాణావత్ సక్రునాయక్, సపావట్ పాండు, మోతీలాల్‌నాయక్, రమావత్ నరేష్‌నాయక్, కుర్ర విజయ్, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, దీపావళి ప్రసాద్‌నాయక్, మునినాయక్, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమీషనరేట్ వార్షిక నేర వివరాలను వెల్లడించిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో 2023 వార్షిక నేర వివరాలను పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ శుక్రవారం ఒక రిపోర్టు ద్వారా వెల్లడించారు. రామగుండం కమీషరేట్ పరిధిలోని రెండు జిల్లాలు పెద్దపల్లి, మంచిర్యాలలో గత సంవత్సరం 2022లో వివిధ నేరాలకు సంబంధించి 6963 కేసులు నమోదు కాగా, 2023 సంవత్సరంలో 8926 కేసులు నమోదు అయినట్లు, గతంతో పోలీస్తే ఈ సారి 1963 కేసులు ఎక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం కమీషనరేట్ పరిధిలోని రెండు జిల్లాల్లో ఎన్నికల సందర్భంగా మొత్తం 3052 సివిల్ అధికారులు సిబ్బంది, 16 కంపెనీల కేంద్ర బలగాలు, 1150 ఇతర రాష్ట్ర ఓటీసుల సహకారంతో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కమీషనరేట్ పరిధిలో 80,805,161 నగదును సీజ్ చేశామని, అదేవిధంగా 2,694,271 రూపాయల విలువ గల బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నామని, 6,86,075 రూపాయల విలువ జేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, 15,38,823.75 రూపాయల విలువజేసే మద్యం, పటిక, బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు, 12,86,564 రూపాయల విలువ జేసే స్వీకర్లు, యాంపిఫయర్లు, టేకు దుంటలు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు, 1400 కేసుల్లో 4296 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ఈ చలాన్ ద్వారా 3,57,412 కేసులు నమోదు చేసి 9,44,38,760 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 11,510 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఆ కేసులలో 6273 మందికి 91,25,730 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. 330 మందిపై 59 గ్యాంబ్లింగ్ కేసులు నమోదు చేశామని, 16,97,023 రూపాయల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. 537 మందిపై 523 గుడుంబా కేసులు నమోదుచేయడం జరిగిందని, వారి వద్ద నుంచి 2656 లీటర్ల గుడుంబా సీజ్ చేయగా,దాని విలువ 10,39,070 రూపాయలుంటుందని తెలిపారు. ఎక్సైజ్ (ఐఎంఎఫ్ఎల్) 890 కేసులను 891 మందిపై నమోదు చేసి, వారి వద్ద నుంచి 5956 లీటర్లు స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ 40,33,433 రూపాయలుంటుందని తెలిపారు. అదేవిధంగా ఎన్‌డిపిఎస్ యాక్ట్, ఐసి యాక్ట్ కింద పలు కేసులు నమోదు చేశామని, మిస్సింగ్ కేసులు, సుపీరియస్ సీడ్స్ కేసులు, రోడ్డు యాక్సిడెంట్ కేసుల వివరాలను, హిస్టరీ షీట్స్ వివరాలను ఈ రిపోర్టు ద్వారా వెల్లడించారు. లోక్ అదాలత్ కింద 1915 కేసులను పరిష్కరించడం జరిగిందని, నాన్‌బెయిలబుల్ కింద 675 వారెంట్‌లు ఎగ్జిక్యూట్ చేశామని, 16,666 ఈ పెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 1332, నేను సైతంలో భాగంగా 739 మొత్తం 2071 సిసి కెమరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 116 ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అయ్యాయని, 32 కేసులలో ఛార్జ్ షీట్ వేసి తరువాత నష్టపరిహారం కోసంప్రతిపాదన పంపగా 5లక్షలు నాలుగు కేసులలో బాధితులకు అందజేసినట్లు తెలిపారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కింద 93 మందిని రక్షించడం జరిగిందని తెలిపారు. షీ టీమ్స్ పని తీరుపై, మహిళా సంబంధిత కేసుల గురించి ఈ రిపోర్ట్ ద్వారా తెలిపారు. 322 సైబర్ నేరాల కేసులు నమోదు అయ్యాయని, 337 కేసులలో బాధితులు పోగొట్టుకున్న సొమ్ము 4,30,89,543 రూపాయలను రికవరీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమీషనరేట్ పరిధిలో మావోయిస్టు కార్యకలాపాలు, పలు శిక్షణ కార్యక్రమాలు, సైబర్ క్రైమ్, ఫింగర్ ప్రింట్ బ్యూరో, ఐటి కోర్, డయల్ 100, టాస్క్‌ఫోర్స్, అభయ యాప్, వైద్య శిబిరం, సీనియర్ సిటిజన్ స్వచ్ఛంద కమిటీ, ఇతర విజయాలను వివరించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోలీసు శాఖ

ముస్తాబాద్, ప్రభాతవార్త: మండల ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలను ముస్తాబాద్ పోలీసు శాఖ తెలిపింది. పాత సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ డిసెంబర్ 31న ఈవెంట్స్, ప్రైవేట్ పార్టీలు, డీజేలకు ఎటువంటి అనుమతి లేదని ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తామని అన్నారు. ఎవరైనా ఎటువంటి కార్యక్రమాలు గానీ, పార్టీలు గానీ నిర్వహించి, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

# యువకులను అభినందించిన పోలీసులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామం రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులకు సంబంధించిన లబ్దిదారులందరూ దరఖాస్తు చేసుకోవడానికి ధిక సంఖ్యలో వచ్చి దరఖాస్తులు స్వీకరణ నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన బైతి నాగరాజ్, దరఖాస్తు స్వీకరణ చేస్తున్న సమయం తన మొబైల్ ఫోన్‌ని పోగొట్టుకున్నాడు. అక్కడే ఉన్న యూత్ నాయకుడు గున్నాల రాజ్‌కుమార్ గౌడ్‌కు సెల్‌ఫోన్ దొరకడంతో వెంటనే అక్కడ విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుల్ చంద్రశేఖర్‌కు అప్పగించాడు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడిని గుర్తించి అతనికి సెల్‌ఫోన్ పోలీసులు అందించారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు అప్పగించిన రాజ్‌కుమార్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాజ్‌కుమార్ గౌడ్‌ను పోలీసులు అభినందించారు.

# ఖమ్మంపల్లిలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీ లబ్ధిదారుల ఎంపిక కోసం ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం సర్పంచ్ సముద్రాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా 915 మంది గ్రామస్తులు దరఖాస్తులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సముద్రాల రమేష్, ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ జి.శ్రీనివాస్, ఎంపిఓ వేణు మాధవ్, ఎఈ ప్రణవ్, పంచాయతీ కార్యదర్శి సాగర్ రావు తదితరులున్నారు.

# అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలందుతాయి

తక్కెళ్లపాడ్(మిర్యాలగూడరూరల్), డిసెంబర్ 29 ప్రభాతవార్త



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ప్రజాపాలన రెండవ రోజైన గ్రామసభ మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్‌లో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రతి నెల 4 నెలలకు ఒకసారి ఇలాంటి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 6 వరకు దరఖాస్తులు చేసుకొని వాళ్ళు అందోళన చెందకుండా తదుపరి కార్యక్రమాలు వినియోగించుకోవాలన్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై ప్రభుత్వం త్వరలో తమ విధివిధానాలను ప్రకటిస్తుందన్నారు. మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ఉట్లపల్లి, శ్రీనివాస్‌నగర్, గూడూరు, ముల్కకాలువ, తక్కెళ్లపాడ్, దుబ్బతండా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించగా 3729 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెలాఫీసర్ జూలకంటి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ హరిబాబు, అర్‌డబ్ల్యుఎస్ ఎఇ మౌనిక, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, సర్పంచులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), తక్కెళ్లపల్లి శ్రీనివాస్, బోగబోయిన రాజుయాదవ్, మాజీ సర్పంచ్ గుండు నరేందర్, అర్ఐ సత్యనారాయణ, ఎపిఎం కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు పాక రాజశేఖర్‌యాదవ్, సుచరిత్ర, పెనర యాదగిరి, గజ్జెల అనితతో పాటు చౌగాని వెంకన్నగౌడ్, గ్రామ అధ్యక్షుడు దొంతగాని బిక్షం, గుండా శ్రీనివాస్‌రావు, వార్డు సభ్యులు కాటయ్య, చౌగాని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక, జిల్లా సివిల్ సప్లై అధికారి రాంపతి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి నాగులపాటి అన్నవరం నారాయణగూడెం నాగులపాడు గ్రామాల్లో రెండో రోజు ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రజలందరు దరఖాస్తుల ద్వారా తమ కావాల్సిన పథకాలను ప్రభుత్వానికి ఈ దరఖాస్తుల ద్వారా తెలియజేవచ్చని అన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎంపీ ఓ నరేష్, ఏపీఎం అజయ్‌నాయక్, ఆర్ఐ దైద స్వప్న, సుందరి మట్టయ్య, సర్పంచులు, మీసాల రమణదేవయ్య, పంచాయితీ కార్యదర్శులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.




ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పోస్టాఫీస్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ తెలిపారు. ప్రధాని మోదీ హామీలపై ప్రచార వాహనం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీకి చేరుకోగా, కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన క్యాలెండర్‌ను అధికారులు ఆవిష్కరించారు. గ్రామ స్థాయిలో పోస్టాఫీస్ ద్వారా అందించే పథకాలపై సంకల్ప యాత్రలో వివరించారు. కార్యక్రమంలో పోస్టాఫీస్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్, పోస్ట్ మాస్టర్ రవి కుమార్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎల్లంకి సంతోష్ కుమార్ తదితరులున్నారు.

# అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా విధులు నిర్వహించాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.దావ వసంతసురేష్ జగిత్యాల అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించబడింది.ఇట్టి స్థాయి సంఘ సమావేశాల్లో బాగంగా విద్య వైద్యం మహిళా శిశు సంక్షేమ శాఖ,సాంఘీక సంక్షేమ ఇతర అంశాలపై సమీక్షించడం జరిగింది.జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన బడి ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందులో భాగంగా మిగిలిన పనులు ఏవైనా ఉంటే అవి త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.కరోనా వ్యాధి మళ్లీ వ్యాపిస్తున్నందున గ్రామాల్లో నిరంతరం సానిటేషన్ చేయాలని ఆదేశించారు.జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు వేడి నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్లలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని తెలిపారు.200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్న వారికి ప్రస్తుత ప్రభుత్వమే చెల్లిస్తుందని 200 యూనిట్లలోపు వాడుకునే వారు ఎవ్వరు కూడా విద్యుత్ బిల్లులు కట్టవద్దని అన్నారు.జిల్లాకు 206 కోట్లు రైతుబంధు నిధులు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 20 కోట్లు మాత్రమే చెల్లించారని,రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డులను వెంటనే విడుదల చేయాలని,పెండ్లి చేసుకునే ఆడబిడ్డలకు లక్ష రూపాయల ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇవ్వాలని,పెంచిన పెన్షన్లను వెంటనే అమలుచేస్తూ అర్హులందరికీ పంచాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు



అన్ని కొనసాగించాలని అన్నారు.మంత్రి కొప్పుల,ఎమ్మెల్సీ కవిత,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సహకారంతో జగిత్యాలకు మెడికల్ కాలేజి తెచ్చుకున్నామని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను సన్మానించారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేసిందని అన్నారు.పల్లె దావఖానలో మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలను తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సభ్యులు,జెడ్పి సీఈవో రఘువరన్,జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకుడు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామంలోని రాయణవేన శంకరమ్మ గత ఆరు రోజుల క్రితం అకాల మరణం చెందారు. శుక్రవారం మృతురాలి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ పరామర్శించారు. అదేవిధంగా రేగడిమద్దికుంట గ్రామంలో వెలిచాల మొగిలి కుమారుడు వెలిచాల అనిల్ గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం పొందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండలంలోని బోంపల్లి గ్రామంలో పిల్లి రమేష్ గౌడ్ తల్లి మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాయణవేన స్వామి, గడిచర్ల రాజు, అభి, వీరబోయిన శంకర్, వెలిచాల తిరుపతి, అశోక్, భూషణవేన శ్రీనివాస్, రాజయ్య, తూండ్ల రాజయ్య, మంతెన లక్ష్మణ్ తదితరులున్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సుల ప్రారంభం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

2023-24 సంవత్సరానికి గాను టైలరింగ్, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషియన్ కోర్సులను శుక్రవారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్థ ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల అభ్యున్నతి కోసం ఎన్నో నిధులు వెచ్చించి ఖర్చు చేస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనలను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డివైపిఎం వేణుగోపాల్, సేవా కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి, సేవా సభ్యులు, ఫ్యాకల్టీ సభ్యులు, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

*చందుర్తి, ప్రభాతవార్త.*

సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు జిల్లా షెడ్యూల్‌కులాల సంక్షేమ సహాయ అధికారి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం సాయంత్రం దుస్తులను, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చందుర్తి సంక్షేమ వసతి గృహం అద్దె భవనంలో కొనసాగుతుండగా, మరో వసతి గృహం కోసం పరిశీలన చేపట్టగా, సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో జిల్లా అధికారి విజయలక్ష్మి అద్దె వసతి గృహాన్ని నిరాకరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి తదితరులున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు బక్కశెట్టి తిరుపతి తండ్రి లింగయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్.వెంట సర్పంచ్ సరోజన మల్లారెడ్డి,మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మహేష్,గ్రామ శాఖ అధ్యక్షులు గంగారెడ్డి,నాయకులు రాజిరెడ్డి,మల్లేశంగౌడ్,చంద్రయ్య,జెజ్జంకి నరేష్,గుమ్మడి జీవన్,గడ్డం జలేంధర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

## డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలో జనార్ధన్,శ్రీనివాస్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్టాఫ్ రిపోర్టర్ మహేష్,కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## కొండ రాధ సంవత్సరిక సందర్బంగా దుప్పట్ల పంపిణీ

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా సహాయక బృందం గ్రూప్ గౌరవ అధ్యక్షుడు సీనియర్ సభ్యుడు కొండ సాయి చరణ్ మన్నెగూడెం గ్రామం,మండలం భీమారం,కొంద రాధ సంవత్సరిక జ్ఞాపకార్థంగా తన అమ్మని దైవంగా తలచి జగిత్యాలలో రోడ్లకు ఇరువైపులా నివసిస్తున్న 26 మంది యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.శుక్రవారం గ్రూప్ సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడ్మిన్ పంచతి బాలరాజ్,నల్ల జనార్ధన్,దండగుల సురేష్,తాటిపాముల రవి,పంచతి అరవింద్,సిరిపురం హర్ష,జూకంటి శశిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌చే బిసిటిఎ క్యాలెండర్ ఆవిష్కరణ

*వేములవాడ, ప్రభాతవార్త.*



వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బిసిటిఎ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మినారాయణ, జిల్లా అధ్యక్షులు పులి రాంగోపాల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణ హరి, రాష్ట్ర కౌన్సెలర్లు కాలేరు రాజన్న, వీరగోని చైతన్య గౌడ్, ఈగ శ్రీనివాస్, సదానందం, వనపర్తి మల్లేశం తదితరులున్నారు.

## వైభవంగా రామయ్య అక్షింతల శోభాయాత్ర

*వేములవాడ, ప్రభాతవార్త.*



వేములవాడ పట్టణంలో అయోధ్య రామయ్య అక్షింతల శుభయాత్ర శుక్రవారం వైభవంగా జరిగింది. బిజెపి వేములవాడ రూరల్ మండలం అధ్యక్షుడు జక్కుల తిరుపతి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు శిశు మందిర్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు శోభయాత్రలో పాల్గొన్నారు. గాయత్రి మాత అమ్మవారి ఆలయం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీగా బయలు దేరి జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బట్టబయలు చేస్తాం

**- చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును తొక్కిపెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం**

**- మంథని నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం**

**- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త:** గత ప్రభుత్వం లక్ష కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో విచ్చల విడిగా అవినీతి జరిగిందని నాణ్యత లేకుండా నిర్మాణం చేసిన ఈ ప్రాజెక్టులో జరిగిన అక్రమాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు ఉంచటానికి సిద్దంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి 5 సంవత్సరాలు పూర్తి కాకముందే డ్యాం శిథిలావస్తకు చేరుకోవటంతో నిర్మాణ సంస్థలు ఏమేరకు నిర్మాణం చేసారో తెలుస్తుందన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోనే నిర్మాణం చేసి మూడు బ్యారేజీలు ఉన్నాను మంథని ప్రాంతానికి ఒక్క ఎకరం కూడ సాగుకు నీరు అందటం లేదన్నారు. 167టిఎంసిల సామర్థం ఉన్న ఎన్ని పంటలకు సాగునీరు అందిస్తుందో తెలియటం లేదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వార ఒక ఎకరాకు సాగునీరు అందిస్తే దాదాపు రూ. 46వేలు వరకు ఖర్చు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వార ఎత్తిపోసే నీటికి 14,344 మోగావాట్ల విద్యుత్‌ను ఖర్చుచేయాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఉపయోగించే విద్యుత్ 90శాతం కాళేశ్వరం ప్రాజెక్టుకే ఉపయోగించాల్సి వస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కొల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగలేదని అదేవిధంగా ముంపుకు గురయ్యే భూములు పంటనష్టం ఇవ్వలేదని వారికి క్రాఫ్ హాలీడే ఇవ్వలేదన్నారు. మంథని నియోజకవర్గం రైతాంగాన్ని ఆదుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపటుతే దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో తిరిగి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి మంథని నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు అందిస్తామని అదేవిధంగా గోదావరినదిపైన అవసరమైఏన చోట్లలో లిఫ్టులు పెట్టి ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించే విధంగా చూస్తామన్నారు. తమకు ఇరిగేషన్ అధికారులపైన ఏలాంటి కక్షసాదింపులు ఉండవని ప్రజలకోసం పనిచేసే అధికారులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందనానరు. కేవలం నాయకుల మొప్పుకోసం పనిచేసే వారికి సరైన రీతిలో జవాబులు చెపుతామన్నారు. రెండు మూడు రాష్ట్రాల సరిహాద్దులో ఉన్న మంథని నియోజకవర్గం అభివృద్దికి మంత్రులు పూర్తిస్థాయిలో సహాకరించాలని ఆయన సహచర మంత్రులను కోరారు.

# కేసిఆర్ తుగ్లక్ నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టుకు గంగలో కలిపాడు

**- కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో సొంత తెలివి**

**- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ముఖ్యమంత్రి కెసిఆర్ తుగ్లక్ నిర్ణయాలతో లక్ష కోట్లతో నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టును గంగలో కలిపాడని తన సోంత తెలివితేటలు వాడి ఇష్టారీతిలో బ్యారేజీల నిర్మాణం చేపట్టాడని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మేడిగడ్డ బ్యారేజీని మంత్రులతో కలసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కిందికి పారుతున్న గోదావరి నదిని పైకి తీసుకరావాలనే ఆలోచనే తుగ్లక్ చర్య అన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు నిర్మానం పూర్తి అయితే కేవలం గ్రావటి కెనాల్‌ద్వార లక్షలాది ఎకరాల కు సాగునీరు అందే అవకాశం ఉండేనన్నారు. తుగ్లక్ నిర్ణయంతో లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తానే ఇంజనీర్‌గా మారి నిర్మాణం చేశాడని నిపుణుల సూచనలను పక్కన పెట్టిన కెసిఆర్ నేడు మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు డ్యామేజీలు అయ్యాయన్నారు. దీనికి ఎవరు భాద్యత వహిస్తారని ప్రజా ధనం అంటే అంత చులకనా అని మంత్రి ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వం తీసుకున్న తుగ్లక్ నిర్ణయాలతో తెలంగాణకు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. పంప్‌హౌజ్‌ల్లో బిగించిన మోటర్లు అసెంబ్లింగ్ మోటర్లని అవి నాణ్యత లేకుండా ఉన్నాయన్నారు. ఇరిగేషన్ అధికారులు మోటర్ల విషయం ఆనాటి ప్రభుత్వానికి ఎందుకు చెప్పలేదన్నారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను చూస్తుంటే బాధగా ఉందన్నారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించే ప్రాజెక్టుపైన చిన్న చూపు చూసిందన్నారు. మేడిగడ్డ వద్ద అవసరం లేకున్నా మూడువ టిఎంసి పనులు చేపట్టారన్నారు. ఈ ప్రాజెక్టు పైన సమగ్ర దర్యాప్తు జరిపించి వాస్తవాలను రాష్ట్రప్రజల ముందు ఉంచేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.

# అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన ఉంటాం

**- కౌన్సిలర్‌లు ఎప్పుడు జనంలోనే ఉండాలి**

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన ఉంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. శుక్రవారం కెటిఆర్ సిరిసిల్ల పట్టణంలో పర్యటించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్‌లతో జరిగిన సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ తాను సిరిసిల్ల ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానని తెలిపారు. కౌన్సిలర్‌లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని పెర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు పథకాలు అందరికి చేరే వరకు పోరాటం చేద్దామని తెలిపారు. అర్హులైన ఒక్కరితో అన్ని పథకాలకు దరఖాస్తు చేయించాలని సూచించారు. విలీన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయితీలుగా చేయడానికి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మున్సిపల్ తీర్మాణం చేస్తామని కెటిఆర్ తెలిపారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా వెంటనే కౌన్సిలర్లు, నాయకులు స్పందించాలన్నారు. ఎంపీ ఎన్నికల్లో తిరిగి సత్తా చాటుదామని కొత్త సంవత్సరంలో కొత్త ఉత్సాహంతో పని చేద్దామని పిలుపునిచ్చారు. అందరికి అందుబాటులో ఉంటూ అవసరమైతే నేరుగా వస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, కల్లూరి రాజు, దార్నం అరుణ, గుడ్ల మంజుల బాలకిషన్, దిడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ గౌతమి**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజాపాలనలో ప్రభుత్వం అందిస్తున్న అభయ హసక్తం అరు గ్యారంటీల అర్హత గల ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోనేలా చూడాలని అదనపు కలెక్టర్ గౌతమి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీవకరణ అదనపు కలెక్టర్ గౌతమి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని అదికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ అలీఫ్ బెగ్, డిఈ ప్రసాద్ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్**



**వేములవాడ, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ అన్నారు. శుక్రవారం తిప్పాపూర్, నాంపల్లిలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభలను ప్రారంభించి మాట్లాడారు. ప్రజా పాలనలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పేదలకు వరం అభయహస్తం పథకాలని, అరుహ్లైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని అన్నారు. ప్రజా పాలన సభల్లో దరఖాస్తు ఇవ్వకపోయిన వారు పంచాయతీ, మున్సిపాలిటీ కార్యాలయాల్లో అందజేసి, రశీదులు పొందాలని అన్నారు. అభయహస్తం గ్యారెంటీల ద్వారా 6 గ్యారెంటీలు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, వెల్కటూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364